న్యూజెర్సీ కథల పోటీలో రూ. 150/- బహుమతి పొందిన కథ

# సంసారజ్ఞానం



— ఎం.వి.బి. వినాయకశర్మ

అనసూయని పెళ్ళి చేసుకోవడంలో నేనేం హీరోయిజాన్ని ప్రదర్శించానని చెప్పకోను. సంగీతరావు ఇంటికి వెళ్ళినప్పుడు రెండు మూడుసార్లు చూశానా అమ్మాయిని, అప్పుడు నాకే ఆలోచనలూ లేవు. ఒకరోజు సంగీతరావు-

''మా ఫాదర్ మా సిస్టర్‌ని నీకు ఆఫర్ చేయమన్నాడు, నీకు ఇష్టమైతే మీ పెద్దవాళ్ళతో మాట్లాడదాం అనుకున్నాం. అఫ్‌కోర్స్ నీకు ఆ ఐడియా లేకపోతే అక్కడదాకా వెళ్ళడం అనవసరంకదా! నీ కిష్టం లేకపోతే... నో ప్రోబ్లమ్ టేకిట్ ఈజీ'' అన్నాడు.

నాకు లీలగా గుర్తున్న ఆమె రూపాన్ని అనేకమంది పెళ్ళికూతుర్లతో పోల్చి చూడడానికి ప్రయత్నించాను. ఎందుకైనా మంచిదని

''నేనెప్పుడూ అంత పరిశీలనగా చూడలేదు. అయినా మా అమ్మావాళ్ళు కూడా చూడాలి కదా!'' అన్నాను.

పద్ధతి ప్రకారం జరిగిన పెళ్ళి చూపులకి నాతో పాటు మా అమ్మ, మా చెల్లెలూ కూడా వచ్చారు. అలంకరించుకొని పొందిగ్గా కూర్చున్న అనసూయలో నాకే లోపం కనిపించలేదు.

''పిల్ల ఏదో వుంది కొంచెం ఛాయ తక్కువ. అయినా వీళ్ళ పరిస్థితేమిటో'' అంది అమ్మ నాతో రహస్యంగా, వాళ్ళ ఇంటి నుంచి బయటికి వస్తూ. మర్నాడు ఆఫీస్ నుంచి వచ్చాక

''వాళ్ళొచ్చార్రా. పది వేలకన్నా పెట్టలేరట. మాట్లాడే మగవాళ్ళు లేరని అలుసు కాబోలు. గుంటూరు వాళ్ళు పదిహేను యిస్తామన్నారు ఎల్లుండి వెళ్ళి పిల్లని చూసొద్దాం'' అంది.

''అమ్మా ఇప్పటికెన్నో సంబంధాలు చూశాం. ఈ మాత్రం పిల్ల ఎక్కడుంది చెప్పు'' అన్నాను.

''అబ్బో! ఈవిడేమంత రంభ నాయనా?''

''సరే నీ యిష్టం. గుంటూరు వెళ్దాం పద'' ఆవిడతో గొడవపడ్డం నాకిష్టంలేదు. అయితే మావయ్య రంగంలోకి దిగడంతో పరిస్థితి మారింది. మావయ్య పన్నెండు వేలకి సెటిల్ చేశాడు.

అమ్మ గునుస్తూనే వుంది పెళ్ళి జరుగుతున్నంతసేపూ వాళ్ళు కనీసం పదిసార్లయినా అమ్మని బతిమిలాడడం నేను గమనించాను.

పెద్ద ఆర్భాటాలేవీ లేకుండా అనసూయ మా యింటికొచ్చింది. అమ్మ నోరు మంచిది కాదన్న సంగతి నాకు తెలుసు. కనీసం ఒక ఏడాది పాటు ఏ గొడవా లేకుండా జరిగిపోతే బాగుండునని ఎన్నోసార్లు అనుకున్నాను. ఆ తర్వాత అదే సర్దుకుంటుంది. అనసూయ నాతో ఎంతో పరిచయం వున్న స్నేహితురాల్లా మెలిగేది. ఆమెకున్న నేర్పు చూసి నేను జీవితంలో ముఖ్యమైన విషయంలో ఏ పొరపాటూ చేయలేదనిపించింది. అయితే కోడలి కొత్తదనం వారం రోజులకే ముగిసింది. మాటల సందర్భంలో ఓ రోజు అమ్మ సందు చూసుకుని గుంటూరు వారి సంబంధం సంగతి ప్రస్తావించింది.

''ఆ పిల్ల చాలా బావుంటుందిట కూడాను'' అంది అనసూయ ముఖంలో దెబ్బతిన్న గుర్తుల కోసం. వెతుకుతూ. నా గుండెలు కొట్టుకున్నాయి. కాని అమ్మ ఆశలు నెరవేరలేదు.

''ఆ పిల్ల జాతకం గొప్పది కాదత్తయ్యా. అయితే మీ కోడలే అయ్యేది కదా!'' అంది నవ్వుతూ. ఓడిపోయిన అమ్మ మొహం చూస్తే జాలేసింది.

''సారీ. అమ్మ అలా మాట్లాడకుండా వుండాల్సింది'' అన్నాను ఆ రాత్రి.

''అమ్మో ఆవిడలా మాట్లాడకపోతే ఆశ్చర్యంతో గుండాగి చచ్చిపోయేదాన్ని కదూ'' అంది నవ్వుతూ.

''ఈ పిల్లకి వంట కూడా సరిగ్గా రావే'' ఎత్తి పొడిచింది అమ్మ - వత్తి పలుకుతూ ఓ రోజు అనసూయ కూరలో ఉప్పు మర్చిపోయినప్పుడు. ఆమె మొహంలో బాధ తాలూకు ఛాయలేమీ లేవు. అయినా

''నేనే ఉప్పు తగ్గించమన్నానమ్మా. డాక్టరు నీకు బీ.పీ. ఎక్కువగా వుందన్నాడు'' అన్నాను.

నాకు అబద్ధాలాడడం పెద్దగా అలవాటు లేదు. ఎవరి కంఠమో వింటున్నట్టుంది నాకే!

నన్నో పిచ్చి వెధవలా చూసింది అమ్మ.

''బాగానే వుంది సొడభ్యం. కొంగున బంగారమే'' అని ముక్తాయించింది. అనసూయ అటు అటువైపు తిరిగి నవ్విందని నాకు గట్టి అనుమానం.

''ఎందుకండీ? నా సంగతి నేను చూసుకుంటా కదా! పాపం మీకు అలవాటులేని ఔపోసన'' ఎదురు నన్ను చివాట్లు వేసింది అనసూయ ఆ రాత్రి.

అది ఏం ఆనందమో నాకర్థం [illegible] అమ్మా, వనజా [illegible], ఏలు వేసుకు [illegible] ఏదో ఒకటి [illegible] ఎప్పుడున్నారో [illegible]. ఒకరోజు ఆఫీస్ నుండి వచ్చాక ఇదే అడిగాను అనసూయని.

''అమ్మావాళ్ళు ఏమైనా అన్నారా?''

''మీకివేం బుద్ధులండీ? అమ్మేవ ది- చెల్లాయేమంది? ఈ చాడీలు వినడం మీకిదేం సరదా? మీకింతకన్నా మంచి ఆలోచనలు రావా?'' అంది నా వంక ఓరగా చూస్తూ. ఆ చూపులో ఎన్ని మధురిమలో! మనుషుల మనస్తత్వాల్ని ఎత్తు నుంచి చూసే విద్య ఎంత మందికి వశం?

మర్నాడు పండగ. అమ్మతో చీరల ఇబ్బంది లేదు.

''ఇది నీకు- ఇది వదినకి''

సంసారజ్ఞానం
—కుమారి

తెలుగు కళా సమితి మ్యాజెర్సీ కథల పోటీలో రూ. 150 /-లు బహుమతి పొందిన కథ

# నస్త్రీ.....

బారెడు జడ — మల్లెలు కుట్టిన జడ, పైన నాగరం, చివర జడ కుచ్చులు, చెవులు వూడిపోయేటంత బరువుగల రాళ్ళ బుట్టలు, ముంజేతుల నుండి మోచేతుల వరకూ గుత్తంగా రాళ్ళవీ, బంగారువీ గాజులు, నడుముకు ఒడ్డాణం, మెడనిండా చంద్రహారం, ముత్యాల అడ్డిగ, గజిబిజిగా అల్లుకుపోయిన పసుపు తాళ్ళు, నల్లపూసలు, చేయి వెడల్పున జరీతో పట్టు చీరే, అదీ జరీ అంచుతో జాకెట్టు — పాల గ్లాసుతో గదిలోకి వచ్చిన శైలజని చూస్తే చాలా జాలి వేసింది రాజారావుకి. ఆ అమ్మాయిని నగలు లేకుండా ఇదివరలో చూశాడు కాబట్టి కానీ, లేకుంటే 'శైలజ అందమయినది' అంటే ససేమిరా నమ్మేవాడు కాదు.

దగ్గరకు వెళ్ళి చుబుకం ఎత్తి, కళ్ళల్లోకి చూసేడు. అర్థమణుగు కాటుక కంటి తళతళలను ఎక్కడో దాచేసింది. చిన్న ముఖం. రూపాయి కాసంత బొట్టు! భగవంతుడా! ఈమెను చూస్తే జాతర్లలో గ్రామ దేవత గుర్తుకొస్తోంది. ఇంకేం ప్రేమ! ఇంకేం శృంగారం!

** ** **

శైలజ తెలివిగలది. మరుసటి రోజు తల్లి తన అలంకరణలో కల్పించుకోబోతే కసిరేసింది. వాలు జడలో, చిన్న బొట్టుతో, సాదా తెల్ల చీరలో గదిలోకి వచ్చిన శైలజ రాజారావుని. సరాసరి స్వర్గంలో దింపింది. తెల్లవారేక, ఆమె తండ్రి కూతుర్ని చూసి గతుక్కుమని "అదేమమ్మా! శైలా! చంద్రహారం వేసుకోలేదే? నీ నగలన్నీ ఏవీ?' అనడిగేడు. ఆయనకు ఆడపిల్లలు రవివర్మ గీసిన మహాలక్ష్మి బొమ్మలా వుండాలి. "ఆయనకి ఇష్టంలేదు నాన్నా!" అన్నది శైలజ తలవంచు కుని. ఆయన నవ్వుకుని కూతురి తలమీద చేయివేసి "అలాగే! అలాగే! అబ్బాయికి ఇష్టమయినట్టే వుండు" అన్నాడు.

** ** **

ఇప్పుడు శైలజారావ్ ఎంతో 'మోడరన్'గా వుంటుంది. భుజాలమీద పడే బాబ్డ్ హెయిర్. చేతులు లేని జాకెట్లు. ఎడమచేతికి వాచీ మాత్రం పెట్టుకుంటుంది.

'శైలూ! మృదువయిన చర్మము, మెరిసే మేని ఛాయ, ఆరోగ్యమయిన శరీరము వుంటే మరే అలంకరణలు అవసరం లేదు సుమా!" అంటాడు రాజారావు ఆరాధనా పూర్వకంగా. ఆమె తండ్రి మాత్రం కత్తిరింపబడ్డ ఆమె బారెడు జుట్టుని తల్చుకుని, అప్పుడప్పుడూ బాధపడుతుంటాడు.

** ** **

"అయామ్ థర్టీ ఎయిట్!" అంది శైలజ.

"ఛ" అపనమ్మకంగా అంది సంధ్యా శ్రీకాంత్.

"నిజం! ఏం చిన్న పిల్లనను కుంటున్నారా నన్ను? బాబీకి తల్లిని. వాడికే పధ్నాలుగు నిండి పదిహేను రాబోతున్నాయి."

"ఎవరూ నమ్మరు తెల్సా! బాబీకి అమ్మలా వుంటారా మీరు" అంది మిసెస్ శ్రీకాంత్ తన కాంప్లిమెంట్‌ను మరింత పొడిగిస్తూ. బాబీ ప్రక్క సోఫాలో కూర్చుని చదువుకుంటున్నాడు. అప్రయత్నంగానే వాడి ముఖం అప్రసన్నంగా మారింది.

గడియారం కొట్టిన ఏడు గంటలూ అరమోడ్పు కళ్ళతో విన్న రాజారావు అది ఎనిమిదో గంట కూడా కొట్టేటప్పటికి వులిక్కి పడి లేచి. కళ్ళు నులుముకుంటూ డైనింగ్ హాల్లోకి వచ్చేడు. అక్కడ వెంకటగిరి చీరె, చిన్న వేలు ముడితో ఒక శాల్తీ బాబీకి ఇడ్లీలు పెడుతోంది. బంగారు గాజుల మధ్య నున్న మట్టిగాజులు చిరు రవళితో కదులుతున్నాయి. ఆ గాజుల చెయ్యి పరిచితమయినదిగా తోచి, ఒక్క అంగలో ముందుకురికి, ముఖంలోకి చూసిన రాజారావు కరెంటు షాకు తిన్నవాడిలా నేలకతుక్కు పోయేడు. చెవులకు రవ్వల దిద్దులు, ముఖాన పావలా కాసంతా కుంకుమ బొట్టు మెళ్ళో నల్లపూసలు.

"మైగాడ్! శైలజీ!" మళ్ళీ చూద్దామని అతను కళ్ళు నులుము కుంటోంటే, చాల్చాలు! బడాయి! నేనే శైలజని... అంది శైలజ నవ్వాపుకుంటూ.

"బాబోయ్! శైలూ! ఏమిటీ వేషం?"

ఇడ్లీ తింటోన్న బాబీ తలను హృదయానికి హత్తుకుని,

"అమ్మవేషం" అంది.

ఓ గాడ్! సేవ్‌మీ!" అంటూ రాజారావు పైకి చూస్తూ చేతులు జోడించేడు.

పితా రక్షతి కౌమారే
భర్తా రక్షతి యవ్వనే
పుత్రస్య రక్షః విరేభావే
నస్త్రీ స్వాతంత్ర్య మర్హతి

(మనువు నుండి మనం దూరంగా వచ్చేశామా?

—కె. కృష్ణకుమారి

ఆఫీసరు: ఆఫీసులో నిద్రపోయేవాళ్ళలిస్టు తయారుచేయమని చెప్పాను, చేసావా:
గుమాస్తా: పొద్దుటతయారుచేద్దామంటేనాకు నిద్రొచ్చింది. మధ్యాన్నం చేసి తెస్తే మీరు నిద్రోతిరి చెప్పాడు గుమస్తా.

—ఎ శాస్త్రి, కాకినాడ

"మన పెళ్ళయ్యాక ఊటీకి వెళ్దామా. కాదె కెనాల్‌కి వెళ్దామా, డియర్?" ప్రేయసిని అడిగాడు ప్రేమారావు.
"అప్పుడే మోగాని. ఇప్పుడు మాత్రం వెంటనే డాక్టర్ దగ్గరికి వెళ్ళాలి డియర్: నాకు నెల తప్పినట్లు అనుమానంగా వుంది!" అంది ప్రేయసి.

అటీటూ అనసూయా, నేనూ బజారెళ్ళి కొనుక్కొచ్చిన చీరలు బయటకి తీశాను.

"అబ్బో పెళ్ళానికి మంచి చీరే తెచ్చుకున్నావే. పోన్లే ఇదైనా వదిన పెళ్ళనాడు పెట్టిన చీరకన్నా బానే వుంది" అంది వనజ. నేను ఆడపిల్లనై వుంటే ఏడ్చేసేవాణ్ణేమో.

"మీ పరధ్యానం మండినట్టే వుంది. ఈ చీర నాదీ. ఆ చీర వనజదీనూ" అంది అనసూయ, చీరలు అటుదిటు మార్చి. వనజ మొహంలో ఘోరంగా ఓడిపోయిన ఫీలింగ్. అయితే నాకూ ఓడిపోయినట్టే వుంది. అది అనసూయ కావాలని మోజుపడి కొనుక్కున్న చీర.

"ఎందుకలా చేశావ్"! అడిగాను అనసూయని ఆ తర్వాత.

"మీరు నా కోసం చీర కొన్నారన్న భావనే చాలు. అది కట్టుకోవడంవల్ల నాకెక్కువగా వచ్చి ఒరిగేదేమీ లేదు."

"అనసూయా నిజం చెప్పు వాళ్ళిద్దరూ అనే మాటలు నీకు బాధ కలిగించడం లేదూ?"

"ఎంతమాత్రం లేదు. వుంటే మీతో చెప్పకోనూ"

"వింటుంటె నాకే అసహ్యంగా వుంది. నీకేం పట్టనట్టు ఎలా వుండగలుగుతున్నావ్?"

"నాకూ అన్నయ్యున్నాడు. మా వదిన గొప్పింటి బిడ్డా కాదు. మా అమ్మ మహర్షీ కాదు. మా అన్నయ్య మా వదిన్ని కాసేపు అనునయించడం, ఆ తర్వాత వాళ్ళిద్దరూ పోట్లాడుకోవడం - వదిన గింజుకోవడం నాకు అలవాటే"

"మీ అమ్మ మీ వదిన్ని అంటుంటే నువ్వేం చేసేదానివి?"

అనసూయ తలవంచుకుని

"నేనూ ఓ పుల్ల వేస్తుండేదాన్ని" అంది సిగ్గుపడుతూ.

ఆ సిగ్గులో కోటి వసంతాలు. శతకోటి వెన్నెలలు. ఈ ప్రపంచానికి అందనంత ఎత్తులో నా ఎదురుగా అనసూయ.

# RAJA-LAKSHMI AWARDS FOR 1991 ANNOUNCED



**Dr. Nataraja Ramakrishna** is the winner of **Raja-Lakshmi Award for the year 1991**. The Award consists of Rs. 50,000 and a citation. In his capacity as a recipient of this award, Dr. Ramakrishna will be invited to the US by the Telugu Fine Arts Society, New Jersey, USA, to receive "Dr. K.V. Rao -Dr. Jyohti Rao Award" of $2,000, $500 from Dr. & Mrs. Chalapathi Rao Somayajula of Colorado Springs and $500 from Dr. & Mrs. Sarma Modali through Greater Washington Telugu Society.

An eminent guru, exponent, researcher and a reviver of dance - dancer himself - Dr. Ramakrishna is reviving, propagating and training disciples in temple dances of India through "Nritya Niketa" in Hyderabad. Born in Island of Bali, he had his earlier training under guru N. Meenakshi Sundaram and Smt. Kalahasti Rajamma, a great exponent of temple dances. He has authored some thirty books on the art of classical dance. He has received 'Kalaprapurana' from Andhra U. the 'Best Natyacharya of South India' from the Central Sangeetha Nataka Academy and 'Bharatakalaprapoorna' from the AP Sangeetha Nataka Academy.

**Raja-Lakshmi Award is an annual award instituted by Sri Raja-Lakshmi Foundation, Madras, a registered body administered by a Trust, in 1979 to promote literature, arts, sciences, humanities and other intellectural pursuits, and to honour distinguished personalities in the fields. The Award is made by the Managing Trustee of the Foundation, P.V. Ramanaiah Raja, a businessman in Madras, inconsultation with a panel of advisors. It is announced on August 15, and presented on November 19, at a function every year.**



**Dr. Boyi Bhimanna,** is the recipient of the **Raja-Lakshmi Literary Award for 1991.** The award consists of Rs. 10,000 and a citation. The recipient of this award will also be receiving another award of Rs. 10,000 instituted by Dr. M.D.N. Rao of US named after his parents Sri Mithinti Adinarayana and Smt. Mithinti Annapoornamma as "MAN-MAP AWARD".

An eminent Telugu Scholar, poet, play-wright, author, critic and journalist, Dr. Boyi Bhimanna is the author of nearly fifty books dealing in classical & modern poetry. His book on "Amdedkarism" is a treatise on the socio-polital ideology of Dr. Babasaheb Ambedkar, as a profounder of a casteless socialistic and integrated Indian Society. Dr. Bhimanna's literary creations comprise mostly of love, beauty, compassion and cosmic communion, with a social consciousness of the Vedic casteless order. Born in a poor Harijan family in 1911, he is a self-made man and received an honorary doctorate from the Andhra U. in 1971, an honorary D. Lit from Kasi Vidyapith, Varanasi in 1976, and Padmasri in 1973. He was a nominated member of the AP Legislative Council (1978-84).

Instituted in 1987 on the occasion of the 60th birthday of Sri. P.V. Ramanaiah Raja, Raja-Lakshmi Literary Award was earlier given to Dr. Ravuri Bharadwaja, Sri Nagabhairava Koteswara Rao, Dr. Tirumala Ramachandra and Sri Ramavarapu Krishnamurthy Sastry.

ప్రముఖ నాట్యాచార్యులు శ్రీ నటరాజ రామకృష్ణ గారికి 1991 రాజా-లక్ష్మి అవార్డు లభించింది. 50,000 రూపాయల నగదు, ఒక బహుమతి పత్రము ఆయనకు ఇవ్వడమౌతుంది. ఇవేగాక, తెలుగు కళాసమితి తరఫున అమెరికాకు ఆహ్వానము, $2,000 కే.వి.రావు-జ్యోతి రావు అవార్డు, $500, సోమయాజుల చలపతి రావు దంపతులచే, $500 మొదలి శర్మ దంపతులచే బహూకరించబడుతుంది. శ్రీ రామకృష్ణ గారు అనాదిగా ఆంధ్రదేశములోనూ, ఇతర ప్రదేశాలలోనూ పెక్కు దేవాలయములలో ప్రదర్శింపబడుతున్న నృత్యములు, నృత్యరీతులను గురించి, పుస్తకముల ద్వారానూ, హైదరాబాదులోని తమ "నృత్యనికేతన్" ద్వారా పలువురకు శిక్షణ నిస్తూనూ, వాటిని పునరుద్ధీకరించుటకు ప్రయత్నిస్తున్నారు. ఆయన కళాకారులు కూడా. బాలి దేశములో తెలుగు కుటుంబములో జన్మించి, మొట్ట మొదటగా శ్రీ మీనాక్షి సుందరం, శ్రీమతి కాళహస్తి రాజమ్మ గార్ల వద్ద నృత్యము నభ్యసించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయము నుండి "కళాప్రపూర్ణ" పట్టమును, కేంద్ర సంగీత నాటక అకాడెమి ద్వారా "ఉత్తమ దక్షిణదేశ నాట్యాచార్య" బిరుదును, ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడెమి ద్వారా "భరత కళాప్రపూర్ణ" బిరుదును కూడా పొందారు.

ప్రతి యేటా ఈ రాజాలక్ష్మి అవార్డు, మద్రాసులోని రాజా లక్ష్మి ఫౌండేషన్ ద్వారా, 1979 నుండీ సాహిత్యం, కళలు, విజ్ఞానశాస్త్రం, మొదలగు రంగాలను ప్రోత్సహిస్తూ వాటిలో నిష్ణాతులైన వారికి అవార్డు నిస్తూ గౌరవిస్తూ వస్తున్నది. ప్రతి సంవత్సరము ఆగస్టు 15న మేనేజింగ్ ట్రస్టీ శ్రీ పి.వి. రమణయ్య రాజా గారు ఈ అవార్డు ప్రకటిస్తూ నవంబరు 19న ఒక సభలో బహూకరిస్తారు. తెలుగు కళాసమితి వారిని అమెరికాకు ఆహ్వానిస్తుంది.

ఈ సంవత్సరం రాజాలక్ష్మి సాహిత్య అవార్డు ప్రముఖ కవులు డా. బోయి భీమన్న గారికి లభించింది. 10,000 రూపాయల నగదు, సన్మానపత్రం ఆయనకు ఇవ్వబడుతుంది. ఇవేగాక అమెరికాలోని డా. M.D.N. Rao గారు తమ తల్లిదండ్రులు శ్రీ మిత్తింటి ఆదినారాయణ, శ్రీమతి మిత్తింటి అన్నపూర్ణమ్మల పేరుమీదుగా "MAN-MAP" అవార్డు (Rs 10,000 నగదు) సమర్పిస్తారు.
శ్రీ బోయి భీమన్న గారు ప్రాచీన, ఆధునిక కవితలలో ప్రావీణ్యులు. సుమారు 50 పుస్తకాలు రచించారు. వర్ణవ్యవస్థ లేని భారత దేశం కోసం ఎన్నో ఉద్యమాలు ప్రారంభించారు. 1987లో శ్రీ పి.వి. రమణయ్య రాజా గారి షష్ఠిపూర్తి ఉత్సవ సమయాన స్థాపించబడ్డ ఈ సాహిత్య అవార్డు ఇంతవరకు, డా. రావూరి భరద్వాజ, శ్రీ నాగభైరవ కోటేశ్వరరావు, డా. తిరుమల రామచంద్ర, శ్రీ రామవరపు కృష్ణమూర్తి శాస్త్రుల గార్లకు లభించింది.

**Raja Lakshmi award presentation program will be conducted in Madras on November 19, 1991 in Madras. All TFAS members are guests of the Foundation. If you happen to be in Madras on that day please let Dr. K. V. Rao (718) 886-4647 know. We will arrange for your attendance at the function.**

FROM THE PRESIDENT.....

Dear Member/Guest:

After Sivaprasad's whistle program in June,1991, TFAS did not have any program. We usually have a function in the summer to give "Dr. K.V. Rao-Jyothi Rao" award to the winner of the Raja Lakshmi award in India. However, Lata Mangeshkar, who was the 1990 Raja Lakshmi award winner, could not come to the US this year to receive our award. We had a Summer Festival and a picnic in 1990 but they were not well attended. Due to these reasons and also the programs expected by TANA artists, we did not schedule any TFAS events during the summer. We cooperated with the Venkateswara Temple and Cultural center in a very successful program by the movie artists who came to TANA led by Murali Mohan (I heard some of our members thought that this was a TFAS program and were a little confused.) We have a busy schedule of programs in September starting with a meeting with Sri Arudra on Sept. 1, light classical and devotional music concert by Srimati Vedavathi Prabhakar Rao on Sept. 8, and violin concert by Kanya Kumari in cooperation with CMANA on Sept. 29. We have tentative plans to arrange a light music concert by G.V. Prabhakar on Sept. 21 (all of these artists except Kanya Kumari have visited TANA.) We hope you will attend these events and make them successful. Also, Srimati K. Ramalaksmi and Srimati Yaddanapudi Sulochanarani, both well-known writers, are in our area and mini-meetings are being arranged to meet them by some individual members. You may wish to participate in these meetings or arrange your own get-togethers.

Congratulations to Indira Kolli on publication of her book "Jeevitha Konalu." Indira, a Life Member of TFAS, writes in Telugu Jyothi and this book is a compilation of her contributions to Telugu Jyothi. Srimati Yaddanapudi Sulochanarani inaugurated the book on Aug 24 at a small gathering arranged by Srimati K. Ramalakshmi.

Congratulations to Dr. Nataraja Ramakrishna of Hyderabad for having been chosen by Raja-Lakshmi Foundation for its "Raja-Lakshmi Award" for the year 1991 and to Dr. Boyi Bhimanna for the Raja-Lakshmi Literary Award for 1991. The will also receive other awards, the details of which are published elsewhere in this issue.

Some of you asked about the advertisement material that comes with the TFAS program notices. TFAS has been doing this for a few years sending such material when a commercial establishment requests so and donates funds to meet the mailing expenses. They give us the material and we mail, and we do not give the mailing list to anyone. This is important because some of our members have indicated not to release their address and/or telephone number. Sometimes we have requests to mail ad material even when we did not have a program notice. We accept such requests, again without releasing the membership list.

Recently I was the moderator of a panel discussion organized by Sri Venkateswara Temple and Cultural Center at their camp. K. Ramalakshmi and Vani Kollipakam discussed the social issues among the Indians in the US. Manavi, an organization to help women with problems, sent information on their work and some statistics which convinced the audience of the serious consequences faced by some Indian women and children (and men in some cases) due to family conflicts. The panelists suggested the possible reasons for conflicts and ways to resolve them before it is too late.There was considerable interest in the discussion and the audience had many questions and comments. TFAS would like to address these issues and create a forum to facilate help. I have already suggested the formation of PACC (Philanthropic and Community Activities Committee) in my note in May 1991 Telugu Jyothi. Please think about this important issue and give me your own ideas on how our organization can help its members who are in need of such help. Thanks!

Murty P. Bhavaraju



PROFESSIONAL QUALITY CONVERSION OF VIDEO CASSETTE THROUGH:
DIGITAL SYSTEM
PAL to NTSC, NTSC to PAL, SECAM to NTSC, VHS, BETA, U-MATIC (¾")
RK VIDEO DUB
PAL • NTSC • SECAM
ASK FOR BELANI
R.K. VIDEO DUB, INC.
60-15 ROOSEVELT AVE., WOODSIDE, N.Y. 11377
(718) 639-2881 • 1-800-734-0880 (Within N.Y.S.)
1-800-851-8514 (Outside N.Y.S.)
Or visit any of our following locations
QUEENS: R.K. VIDEO DUB. INC at SAM & RAJ
37-08 74th St., Jackson Heights, NY 11372 (718) 803-1013. Ask for LILU
MANHATTAN: 1182 Broadway, Suite 1607, N.Y., N.Y. 10001
(212) 213-8457 11AM-5PM
BOMBAY, INDIA: 483832, 481468. Ask For PRATAP



# DAMA VENKAIAH ASSOCIATES

## TAXES, INSURANCE & PENSION SERVICES

## (T.I.P.S)

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654
(201) 463-0876

Seminars on Taxes, Insurance & Pension Topics
CALL FOR CONVENIENT LOCATIONS

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender cost index.

**NOTICE: This is not a Universal life product—we *do not* recommend Universal life products.**

| EOL Plan Age | Insurance Amount | Premium | 10th Year Cash Value* | 20th Year Cash Value* |
|---|---|---|---|---|
| 30 | $100,000 | $ 741 | $ 7,774 | $ 29,951 |
| 35 | 100,000 | 893 | 9,355 | 35,422 |
| 40 | 100,000 | 1,094 | 11,270 | 41,857 |
| 45 | 100,000 | 1,357 | 13,638 | 49,272 |
| 50 | 100,000 | 1,709 | 17,183 | 59,802 |
| 53 | 100,000 | 1,979 | 19,716 | 67,237 |
| 55 | 100,000 | 2,189 | 21,661 | 72,897 |
| 60 | 100,000 | 2,856 | 27,484 | 89,470 |
| 65 | 100,000 | 3,805 | 36,012 | 112,320 |

*Includes dividends which reflect current claim, expense, and investment experience and are not guarantees of future results.

## NEW FIVE PAYMENT PLANS

**Insurance Amount $100,000** ACL Plan

| Age | Premium | Age | Premium |
|---|---|---|---|
| 35 | 1,336 | 50 | 3,120 |
| 40 | 1,750 | 55 | 4,158 |
| 45 | 2,332 | 60 | 5,477 |

**WE HAVE PLANS WITH EVEN LOWER PREMIUMS—CALL FOR RATES**

**If you can find a truly less expensive policy we will refund your premiums. Ask for details.**

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

## భుజ స్కంధా వారం



ఉన్నచో నాకు ఇరవై హస్తాలు
ఉల్లేఖిస్తాను దస్త్రాలపై దస్త్రాలు
ఈ వినంగా నువ్వు కొయ్యకయ్యా కోతలు
ఇరవై చేతులున్నప్పుడు ఉంటాయి పది మూలలు

రావణాసురుడి తొమ్మిదో నెంబరు తలకాయ
తనకు కావాలంటుంది పచ్చిమిరపకాయ
అదే సమయంలో అతగాడి ఏడో నెంబరు నోరు
అర్జంటుగా అందించమంటుంది బాదంఖీరు
మూడో నెంబరు ముక్కుమీద వాలిన ఈగను
ఎన్నో నెంబరు ఎడం చెయ్యి తోలాలో దానికే
తెలియును

ఒకటో నెంబరు నోటికి వేసినప్పుడు దాహంబు
డిటో నెంబరు ఎడమ చెయ్యి అందిస్తుంది మరచెంబు

ఐదో నెంబరు మూతిమీదున్న మీసాలపైనె
ఆదే నెంబరు కుడిచెయ్యి పూస్తుంది సంపెంగ నూనె
రెండు గుద్దుకైళ్ళ క్రాసింగులో అవుతాయే
మూడు ఏక్సిడెంట్లు
ఆనాడు రావణ హస్తాలు ఎలా చేసుకొన్నాయో
ఎరేంజిమెంట్లు

ఆ బాధ పడలేదు ఎప్పుడూ అతను
అసలు విషయం చెబుతాను శ్రద్ధగా విను
ఒక చెయ్యి కింకోటి వచ్చినప్పుడు అడ్డం
ఒరలోంచి వచ్చి ఖండించేది ఖడ్గం
అయినా ఆ చెయ్యి తరవాత మొలిచేది
ఆ అదృష్టం బాబూ నీకూ నాకూ ఏది.

ఇంటింట ప్రశ్నల మండి

← ఆరుద్ర →



## ఆ— రుద్ర బ్రహ్మకి హైలమా!

థింక్ టేంక్ ఆరుద్ర
తెలుగు సాహిత్యపు
డేటా బేంక్ ఆరుద్ర
టాకింగ్ లైబ్రరీ ఆరుద్ర
అనటంచు
చిత్రకారుడు బాపు
భలే చక్కగాను చిత్రించిన
సాహితీ బ్రహ్మ ఆరుద్ర
చిత్రమొకటి
తిలకించితి నాకపరి
విచిత్ర మనిపించి
తరచి తరచి చూచితి
చిత్ర మదేమిటని —
బహుకొంటె, బాపు
అనుకొంటి నేను —
ఎల్లవేళలయందు చేతులు రెండు
తెలుగు సారస్వత రచనా వ్యాసంగంబందు
క్షణమైన తీరిక నెడిదే యెరుగకుండు
పాపమూ మూడో చేతుల కోరికల
ముచ్చటలనే చేయి తీర్చు?

— ఇందిర
SUFFERN, NY

## కొన్ని "క్రొత్త" కవితలు

### హెచ్చరిక

ప్రథమ : వాసాల నరసయ్య

కొన్ని పువ్వుల చాటున
రక్తాన్ని కళ్ళ చూచే
ముళ్ళుంటాయ్ చూడు।
కొన్ని నవ్వుల మాటున
కన్నీళ్ళన్ని కాంక్షించే
కుళ్ళుంటుంది నేడు.

### ఒకటే గాత్రం

ద్వితీయ : తాడేపల్లి పతంజలి

అప్పు గ్రహించేటప్పుడు మౌనం
తిరిగి ఇచ్చేటప్పుడు భీషణం
మేషానికి మానవునికి ఒకటే సూత్రం
రూపం వేరయినా ఒకటే '' గాత్రం ''

### యక్ష ప్రశ్న

తృతీయ : ఎం. బి. వి. రమణ

ఏ దిక్కు............ ?
ఉత్తరమా ... .. ... .... ?
దక్షిణమా ... .... .... ?
ఆ రెండూ కావా ... ... .... ?
అయితే నువ్ దిక్కు మాలినట్లే
నీ ఆశ అస్తమించినట్లే

(విజ్ఞాన వివర్ధినీ పరిషత్తు బొబ్బిలి వారి వివర్ధినీ విద్యాలయం వారు నిర్వహించిన "క్షయ" ఉగాది మినీ కవితల పోటీలో బహుమతి పొందినవి.)


**Pure Kanjeevaram SILK SAREES**

NEW ARRIVALS

VARIETIES COLORS

**Bargavi Sundararajan**

Phone : (908) 819-0773
Fax (908) 985-4799

# రెండు "నేను" ల ఆత్మగణితం

1. నేననేకాత్మ, నేనేకాత్మ;
సంకలనం (+), నేనేకానేకాత్మ,
వ్యవకలనం (-), నేననాత్మ.

2. నేనైకాత్మ, నేనేకాత్మ;
సంకలనం (+), నేనైకాకాత్మ.
వ్యవకలనం (-), నే 'నాత్మ'
ద్రుత విభాగతః, నేన్ ఆత్మ.

3. ఒకటే రెండూ = ఆత్మ, అనాత్మ
గణిత సమసనం, ఆత్మానాత్మ
విచారించవలసిందేమని?
ఏ నేనని తేలాలని.

4. నేనని తత్పురుష
నేను బహువ్రీహి.

5. అర్థం కానిది అన్వయించదో!
అన్వయ మయేదర్థం కాదో!
"అర్థ మనర్థం భావయ నిత్యం"
ఆత్మ సాహిత్య మాలోచనామృతం,
లోచనమంటూ ఒకటుంటే.

6. పద(వి)భాగం పని చేయని
(= అందని) పరమ పదానికి
నిచ్చెనలట, సర్పాలట!

— కోట సుందర రామ శర్మ
LIVERMORE, CA.

# గుమ్మడి

పాత్రకు లోబడి
పోషించే వరవడి
అలవరచు కున్న గుమ్మడి
లో పాత్రలు చొరబడి
అతనే తామని పొరబడి
చూసేవాళ్ళదృష్టిలో నిలబడి
చేరి కూర్చుంటాయట ఒక్కుమ్మడి.

దగాపడిన మనసుల ముద్రపడి
న నటుడిగా ఎక్కువగా కనపడి
న గుమ్మడి చేతిలో దగా పడి
న పాత్రలు లేవంటే నమ్మడి!

నాటకరంగంలో చిత్రిక పడి
చిత్రసీమలో ఉంతెత్తున స్థిరపడి
తన స్థానం తనదేనని నొక్కోటూ అనబడి
న ఈ గుమ్మడి నటనార్థులకొక పాఠాలను చెప్పెడి బడి.

నటుడిని మించిన మనిషని నామడి
మంచిని పంచెడి నటుడని వినికిడి
గావిని, కని పోదామని, ఇటులని పోదామని
వచ్చితి, చూచితి, మెచ్చితి
ఇటు లక్షర గుచ్ఛము ఇచ్చితి
కనుడి వినుడి గుమ్మడి మించిన గుమ్మడి
గుమ్మడి యని ఉమ్మడిగా అనుడి.

— సీయస్సే మురళి
CLAREMONT, CA

(జూన్ 9, 1991, claremont లో జరిగిన గుమ్మడి అభినందన సభలో సమర్పించినది)


**SKYLINE**

**INTERNATIONAL TRAVEL CORPORATION**

307 East 44th Street, Suite 514
New York, NY 10017

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL
PROMPT & EXCELLENT SERVICE
COMPETITIVE AIR TRAVEL FARES

For More Information Please Call:
Mr. Vivian
Chairman

Tel: (212) 573-9016
(212) 370-9392
Tlx: (ITT) 4941370

Member of IATA

# ఎలిజీ........

— పార్వతి పెనుమర్తి
PASSAIC, NJ

నువ్వు వచ్చావు
జీవన చైతన్యం వెంటపెట్టుకొని,
హఠాత్తుగా,
కాలం
నా గదిని చుట్టేసింది
ప్రతి వస్తువులో
ఉదయ కాంతి
కలలన్నీ
చుట్టూ పరిచి
కవ్విస్తూ
ఎదురుగా నువ్వు
కాలం
నాగదిలో ఆగిపోయింది
గుండె పొరలన్నీ తాకే
ఊసుల్ని మీటుతూ
నీ పసినవ్వు
నా తడి గుండెలో
లయ విన్యాసాలు
ఇన్నేళ్ళ తర్వాత
మళ్ళీ
చూపులలా కలిసి
వేలాది జన్మలు
సుళ్ళు సుళ్ళుగా కరిగి
కాసింత తడిగా
నా కంట్లో జారాయి.
ఈ క్షణం
ఒక్క మాట చాలు
నాలో
పర్వతాలు బద్దలవడానికి
ఒక్క స్పర్శ చాలు
శతకోటి గంగలు
భువి ఉప్పొంగడానికి
ఒక్క అనుభూతి చాలు
నా నరాల తంత్రులు
జీవించినంత కాలం
శ్రుతించడానికి
కాని,
ప్రియతమా,
నా గదిలో
ఆగిన కాలాన్ని చూసి
ఇది
ఎదురువున్న నా చిత్రించిన
సజీవ చిత్రాలు చూసి
కాలచక్రం
అశాంతిగా కదిలింది
కంగారుగా
సృష్టికి ఫిర్యాదు చేసింది
ఉరుకుల పరుగులలో
ఆగిన కాలం
కాలచక్రంలో కలిసిపోతూ
బాధగా
చివరి క్షణాన్ని
నా ముందుకు విసిరింది
ఆ స్పర్శ
నా స్మృతుల పుటల్లో
చెరగని
శిలాక్షరాలు
అందుకే అంటాను
ప్రతి ఎలిజీ
విషాదాంతం కాదు.

("అమృతా ప్రీతమ్" గేయం చదివిన ప్రేరణతో .... పార్వతి)

---

# ఇది ఓ పర్వదినం

(ఆగష్టు 24, 1991)

— కిడాంబి రఘునాథ్
PISCATAWAY, N.J.

ఈ రోజు పర్వదినం
జరుగుతున్న వాస్తవానికి
తన ఊహల్ని జత చేసి
అడపా దడపా
మా సోదరి ఇందిర
వ్రాసిన రచనలన్నీ
అచ్చు వేశారు.
వాటిని ఈ రోజున
ఆవిష్కరిస్తారట
వాడ వాడలా
పండుగలట
రష్యాలో కమ్యూనిష్టు పార్టీ
నశించిందట
ఇండియాలో
ఇండస్ట్రీ లైసెన్సులు
రద్దు చేశారట
లెబనాన్‌లో టెర్రీ ఆండర్సన్‌ను
విడుదల చేస్తారట
కనెక్టికట్ ఇన్‌కంటాక్సును
పెట్టారట
న్యూవార్క్ ఎయిర్‌పోర్ట్‌లో ఫ్లైట్లన్నీ
సమయానికే వస్తున్నాయట
త్రివేణి గారింట్లో అందరూ
తెలుగే మాట్లాడుతున్నారట.
ఇంతకీ
పుస్తకాన్ని ఎవరు
ఆవిష్కరిస్తున్నారో
తెలుసా!
పడుచు వాళ్ళ గుండెల్లో
గిలిగింతలు పెట్టే
నాయికానాయకులను సృష్టించి
స్వాభిమానం, సామరస్యం
అతిశయం, అతిదార్ఢ్యం
అతి క్రూరం, అతిమాంద్యం
వ్యక్తి వ్యక్తి విలువలను
అద్దం పట్టి చూపించి
మీ ప్రతిబింబం
ఇక్కడే అంటూ
అందరినీ మేలుకొలిపే
నలభైకోట్ల ఆంధ్రులకు
ప్రియమైన మహావ్యక్తి
శ్రీమతి యద్దనపూడి
సులోచనా రాణి గారు.
అయితే, ఇక్కడ
ఇంకెవరెవరున్నారో
విన్నారా???
తెలుగులోని సాహిత్యపు వీథుల్లో
విహరించని వాడలేక
అందులోని అందాలకు తాంబూలాలందించి
తెలుగులోని సొబగులను బలేచక్కగ చూపించి
మనిషిలోని మానవతకు
ప్రతిరూపంగా నిలిచిన శ్రీ ఆరుద్ర గారు
కాదు కాదు, శ్రీ ఆరుద్రా రామలక్ష్మి గారు.
ఇక రామలక్ష్మి గారు ఇక్కడే వున్నారు.
భారతంలో వెలుగు ముక్క
ఆంధ్రంలో తళుక్కు ముక్క
చెప్తుంది ఉన్నది ఉన్నట్టు
నమ్మినదైతే నడుం పట్టు
సమాజపు రీతుల్లో వెకిలితనపు వ్యత్యాసాలను
నిర్మొహమాటంగా చూపించి
వ్యక్తిత్వపు ఔన్నత్యం
వ్యక్తులలో సమభావం
కలగాలని కలం పట్టి
పథం చూపే విదుషీమణి.
అమెరికావారు, ఆంధ్రంవారు
భారతీయులు, అంత వున్నారు.
ఇంతమంది మహామనులు
శశిధరుని చల్లని వాసంలో
త్రివేణీ తీరవిహారంలో వుండగా
ఈ రోజు పర్వదినం గాక
మరేమవుతుంది?

(8/24/91 ఇందిరగారి పుస్తకం "జీవితకోణాలు" విడుదల సందర్భంలో చదివినది.)

## మా తెలుగు తల్లికి మంగళారతులు

- ఉ. సావిత్రి, SCARSDALE, NY

జననీ జన్మ భూమిశ్చ-స్వర్గాదపి గరీయసి
అన్న సుభాషితంబు - మన మేనాడో ఎరిగినదే॥
దేశభాషలందు తెలుగు లెస్సటంచు - చెప్పినాడు కృష్ణరాయలెప్పుడో॥
మా తెనుగుతల్లికే మల్లెపూదండటంచు - కేమోడ్చి కీర్తించిరెప్పుడో॥
తెలుగు దేశము నాది తెలుగు బాలను నేను
ఈ పాప జగమంత సాటి వెలిగించాలి
మా నోము లప్పుడు మా బాగ ఫలియించాలి
అటంచు తెనుగు తల్లులు పిల్లల దీవించిరెప్పుడో॥
ఏ దేశమేగినా ఎందు కాలిడినా
తెలుపరా నీ తల్లి భూమి గౌరవమూ
నిలుపరా నీ దేశ జాతి గౌరవమూ
అని భావితరాన్ని కవులు దీవించిరేనాడో॥
తెలుగు గడ్డ మీద జన్మించినాంధ్రులు
ప్రవాసాంధ్రులై మిగిలి యున్నారు
దూరాతి దూరాన పశ్చిమాంధ్రులలో
నిలిపారు మన దేశ, జాతి గౌరవములు" అయినా
ఎదలో హృదయాంతరాళంబులలోన
వంత చింతల లోడి భావ తలయంబులు
చిక్కు ప్రశ్నలతో నన్ను పరి పరి విధాల
కలవలపరచె నా కార్య శూన్యతకు॥
ప్రశ్న పరంపరలతో సతమత మౌతున్న నన్ను
దేశ భాషలందు తెలుగు లెస్సంటివే?
అన్యుల ననుకరించుటది నేరంబు కాదు
ఆచరించుట తప్పని భావంబు కాదు.
ఏ దేశ భాషను విడనాడిన నీ ఘనత
ఏమని కొనియాడుదు నీదు సంస్కృతిని
పాశ్చాత్య వాతావరణంబు పిల్లవారిది యైన
ఇంట నీ ఆచరణము తెలుగువారిది కాదా?
"టానా" లో ఉపన్యాసాలు ఇంగ్లీషువైననూ
నీ యింట నీ భాష లోపించు టేల?? అన్నప్రశ్నకు
నా నోట ఏ మాట పెకిలి రాలేదు
కాదు అబద్ధమని బొంకనే బోలిని
ఎటు విన్న ఎటు కన్న ఆంధ్రమే లేదు
ఆంగ్లమే ... ఆంగ్లమే.. ఆంగ్ల ప్రపంచమే.
మాతృభాషను తల్లి ప్రోత్సహించుట లేదు
అన్యభాషల పలుకులకు ముగ్ధులౌతారు
తప్పు ఒప్పులలోన నిమిత్తమే లేదు
తనపాప ఇంగ్లీషు పలికితే లేరాలి
సంస్కార భావాలు వెలికి మాపిన వేళ
ఈతరం పిల్లలు ఏ దరికి చేరాలో.
స్వంత భాషను త్యజించుట స్వయంకృతాపరాధం
పర భాష పలుకులు ఆత్మవంచనకు మార్గం
స్వభాష విడనాడుట పాపం కాకున్న
స్వంత తల్లిని చంపుట పాపమెట్లగును?
ప్రవాస వనితలు పాడి తలచిననాడు
తియ్యని పలుకులలో తేనెలొలుకునాడు
తెలుగు శబ్దాలలో బిడ్డలను పెంచిన యప్పుడు
పాడుతా గళమెత్తి మా తెనుగు తల్లికి
మల్లెపూదండలతో కంఠాల నింపెత్తి.
అంతవరకూ - మా కన్న తల్లికి మంగళారతులూ
అర్పించాను - కరములు కీలించి అవనత మనస్కనై॥

## ఎరుపు - నలుపు

అరుణోదయంబెరుపు, అరుణాచలంబెరుపు
అర్కమండల మెరుపు, అగ్ని ఎరుపు
బ్రహ్మదేవుండెరుపు, బందూక మది ఎరుపు
ఘనే ఘణాదుమెరుపు, పద్మమెరుపు
పద్మరాగం బెరుపు, పగడంపు తీగ ఎరుపు
కుందనపు ఛాయ ఎరుపు, కుంకుమెరుపు
మంకెన పువ్వెరుపు, మరి దొండ పండెరుపు
ఆరుద్ర పురుగెరుపు, ఆలివ ఎరుపు
ఎరుపు చెప్పగ నేల పదలి మేత్రైన
గుణము కలిగెనేని కోటి సేయు.

ఇంద్రాచల నల్పు, ఇంద్రనీలము నల్పు
ఇంద్రవ్రజము, యముడు నల్పు
సామజంబులు నల్పు, రామచంద్రుడు నల్పు
రాధావల్లభుడు నల్పు, రాత్రి నల్పు
నీరజాక్షుల కొప్పు నెరివెండ్రుకలు నల్పు
కొమ్మైన కస్తూరి బొట్టు నల్పు
శివుని కంఠము లోని నల్పు, చంద్రునిలోని నల్పు
నీలోత్పలములు నల్పు, నీరు నల్పు
నలుపు చెప్పగ నేల నాలికే మేత్రైన
గుణము కల్గెనేని కోటి సేయు.

సేకరణ: బంగారు సరోజినీ దేవి
East Hills, NY.

(పై సీసపద్యాలు అందరికీ తెలిసినవే ననుకుంటాను. కానీ పాటలాగ, రాగయుక్తంగా చదువుతే పిల్లలకు సునాయాసంగా కంఠతా వస్తుంది. దీనివల్ల మన భాష, ఉచ్ఛారణ చక్కగా అర్థమవుతాయి. మనమలాగే చదువుకున్నాముగా. — కె.ర.)

## THE FLAMINGO

by Roman Gupta, age 13 DALLAS, TX

Oh gracious pink king
look at your followers,
you are taller and more noble in stature
than your tribe.
A court is what your flock is
with a scale of beings
ranked from high to low.
But who is it that chooses?

You move to the left
and your flock shall.
Just as if you stop
or go to choose your mate
whom you need so much
they shall too.
And as you sway your head,
to the female whom you choose,
she resists,
not following.
The more you wish her to be your mate
the more she resists,
and with all your power and nobility
I wonder who the king is now.

**MATRIMONIALS:**

**M9107213:** Match invited for well-qualified handsome professional, 38, Kamma, CT, Well employed in US. Likes reading, swimming, movies and travel. Legally divorced. Mother has 2 school children. Details with photo to the following address. No bars.

**M9107223:** M. Andhra, 37, Doctor, Well established, Broad-minded, Easy going, recently divorced on substantial moral grounds, invite alliance from sincere, sweet natured, beautiful girls. Write with photo & particulars to 28-28, 3rd St., Berwick, LA 30342. Nothing important than a compatible match.

**M 91082302:** Andhra Engineer, 45 yrs. Divorced Vegetarian, Looking for tall, slim and attractive lady. Please write to the following address.

**F9107283:** Seeking well-placed, handsome, professional Telugu Brahmin groom for a beautiful Telugu Brahmin girl, 5'4", 28 yrs. Has Masters in Botany & Education. Contact Dr. Moorthy at (216) 779-4963 or brother at (408) 773-8574.

**F9109291:** Parents invite from Doctors/Ph.D's/Professional for Andhra Brahmin Girl, 26 yrs., 5'4". Reply with Biodata and returnable photo to the address below.

**F9109301:** Parents invite alliance for a Kamma Doctor with recent green card from Professional/Doctor Bridegrooms around 27-31 years for immediate marriage. Please send photo along with telephone number and details to RAO, 5200 Anthony Wayne Drive, Apt #1102, Detroit, MI 48202.

**F9109311:** Vysya parents invite correspondence from South Indian Medical Doctors (25-28 yrs.) for their daughter, Ivy League School educated, MD (graduating in 1992), 24 yrs. 5'4", slim, interested in Indian Culture. Please contact (908) 264-7422.

********************************

Matrimonial enquiries & Info. TFAS-MS, 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address, please send us the particulars of the respondent so that we can forward to the advertiser. **Please note that neither TFAS, Telugu Jyothi nor any of its members are responsible for any consequences arising out of this column.**

********************************

------------------------------

For Members of TFAS of good standing, the matrimonial ad will appear for three consecutive times free of charge. If they would like to continue the ad for three times in a batch (any number of batches allowed) a written request has to be made. This is only to avoid repetition for a longer period of time. For non-members, the ad donation is $5/per insert.

********************************

**Coding: 1st ltr. M or F. Next two digits: Year, Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No. of times appeared.**

********************************






# రవళి

— తెన్నేటి సుధ.. HYDERABAD

"రవళీ!...."

పరధ్యానంగా ఉన్న రవళి ఉలికి పడింది.

"ఏమిటి రమేష్ – నన్నింతసేపు వెయిటింగులో పెట్టడం ఏమన్నా బాగుంధా– చూడు చీకటి పడిపోతోంది. నేనింటికి ఎప్పుడు వెళ్ళాలింకా!" అంతసేపు నిరీక్షించిన విసుగూ, రమేష్‌ను చూసిన ఆనందం– రెండూ మేళవించినై ఆమె మాటల్లో.

ఆ అలకకూడా మనోహరంగా ఉంది రమేష్‌కి. అలిగిన రవళిని మరింత ఉడికించి ఆనందించడం రమేష్‌కి చాలా ఇష్టం.

కానీ ఆరోజు రమేష్ మొహం వాడిపోయి ఉంది దిగులుగా కనిపిస్తున్నాడు. ఇంకోప్పుడైతే "నిరీక్షణలోనే ఆనందముందోయ్" అనో, మరోమాట అనో వాతావరణం ఉల్లాసపరచే వాడు.

"సారీ రవళీ! నువ్వు ఎదురు చూస్తుంటావని తెలుసు. అందుకే తప్పనిసరిగా ఇప్పుడయినా వచ్చాను. మా అమ్మని హాస్పిటల్‌లో చేర్పించాం." నుదుటికి పట్టిన చెమట తుడుచుకుంటూ చెప్పాడు రమేష్.

"సారీ రమేష్!– ఏమిటీ మీ అమ్మగారి సుస్తీ...." ఆందోళనగా అడిగింది రవళి.

కొంచెం సిగ్గుపడ్డాడు రమేష్........ ఆశ్చర్యపోయింది రవళి. కుటుంబ విషయాలెప్పుడూ రమేష్ ఆమెతో చెప్పలేదు. రవళి రెట్టించి అడిగితే అప్పుడు చెప్పాడు రమేష్. "అమ్మకి డెలివరీ టైమ్, తను చాలా వీగ్గా ఉంది. ఇవాళ పొద్దుటినుంచి ఒంట్లో బాగాలేకపోతే ఆసుపత్రికి తీసుకువెళ్ళాను."

"మీ అమ్మ ఇప్పుడు ప్రెగ్నెంటా! ఈ వయసులో ఇది.... ఎన్నవది?" తెల్లబోతూ అడిగింది రవళి.

రమేశ్‌కి ఆ విషయం గురించి మాట్లాడాలంటే చాలా సిగ్గుగా ఉంది. "పదవ కాన్పు. ఏంచెయ్యను రవళీ, ఆపరేషన్ చేయించు కోమంటే దేవుడిచ్చిన పిల్లల్ని వద్దని కూడదంటుంది. నాన్నదీ అదే చాదస్తం."

రవళికి చాలా ఆశ్చర్యంగా ఉంది. కాలం మారి పోతున్నా ఇంకా ఇలాంటి మనుషులు మిగిలి ఉన్నారంటే నమ్మలేక పోతున్నది

"ఏమిటట్లా చూస్తున్నావ్! నా మీద అలక తీరలేదా అమ్మాయి గారికి" రమేశ్‌లో సహజంగా ఉండే ఉత్సాహం రవళి సమక్షంలో మళ్ళీపుంజుకుంది.

"అహాఁ అలగడానికి సమయం సందర్భం లేదా? ఇప్పుడావిడ ఎట్లాఉంది?"

"రమేష్ మనం మాటల్లో పడిపోయాం. మీఅమ్మ హాస్పిటల్లో ఎట్లాఉన్నారో తెలియదు కదా–. వెళ్దాం పదండి........ముందు మీ ఇంటికి వెళ్ళి...."

"నువ్వు మాఇంటికి వస్తావా?" ఆశ్చర్యంగా అన్నాడు రమేష్.

"అదేమిటి, నేను రాకూడదా?" కాస్త బాధగా అంది రవళి.

"అహాఁ రాకూడదనికాదు రవళీ! నిన్ను శ్రమ పెట్టడం నాకిష్టం లేదు. అసలు మా ఇంటి పరిస్థితి చూస్తే, మన పెళ్ళిపేరు చెబితేనే పారిపోతావేమో...."

"నన్నర్థం చేసుకున్నదింతేనా రమేష్. నిన్ను పెళ్ళిచేసుకుంటే ఆ ఇల్లు నా ఇల్లుకాదా? పద వెళ్దాం"– ఆమె పట్టు వదల్లేదు. రమేష్ కదలక తప్పలేదు.

ఇంట్లోకి అడుగు పెడ్తూనే కనిపించిన దృశ్యం– కుర్చీలో కూర్చుని ఇంటాయన అదే రమేష్ తండ్రి సిగరెట్టు తాగుతూ పావులు జరుపుతున్నాడు ఒక్కడే. ఆ గదంతా సిగరెట్టునుసి, పేకముక్కలు చిందర వందరగా పడిఉన్నై. "ఈమె నా ఫ్రెండ్ రవళి" అని పరిచయం చేశాడామెను తండ్రికి. ఆయన నిరాసక్తంగా నమస్కారం పుచ్చుకుని మళ్ళా తనపనిలో లీనమైనాడు.

రవళి రమేష్‌తో లోపలికి నడిచింది. ఒకావిడ మంచంమీద పడుకునుంది మూలుగుతూ. వాళ్ళక్క అని ఊహించింది రవళి.

ఈ రాత్రికి డెలివరీ అవుతుందని చెప్పింది డాక్టరు.

"ఐతే ఇల్లుగడవడానికి, అంటే– మీ పిల్లలు తొమ్మిది మందీ, మీ అమ్మ, నాన్న– అందరికీ మీ సంపాదనే ఆధారమా?" రవళి కుతూహలంగా అడిగింది.

"అవును రవళి ఇంటి అద్దెలేదు– స్వంత ఇల్లే అనుకో. వచ్చిన చిక్కేమిటంటే అదేం చిత్రమోగానీ సంసారముంటే అమ్మకీ, నాన్నకీ కూడ పట్టలేదు. ఆఫీసునుంచి వచ్చాక ఆయన దదో లోకం. చదరంగమో, పేకాటో ఆడ్తుంటారు. మిన్ను విరిగి మీదపడ్డా లెక్క లేదాయనకు. అమ్మకెప్పుడూ అనారోగ్యం–ఎట్లాగో వంట అయిందని పించి మంచమెక్కుతుంది.– అదీగాక ఎప్పుడూ ఇంట్లో చంటిపిల్లలూ, మందులూ, మాకులూ. నాకు ఒక అక్క ఉంది.– దానికీ ఇప్పుడు డెలివరీటైమ్ – పెళ్ళై ఐదేళ్ళు కాలేదు–ఇది మూడవ కాన్పు. ముందు ఇద్దరూ అమ్మాయిలే. ఈ సారి అబ్బాయి పుడ్తే ఆపరేషన్ చేయించు కుంటుందట".

"లేకపోతే?"

"ఇంకోఛాన్స్" ఇక నా నలుగురు తమ్ముళ్ళు ముగ్గురు చెల్లెళ్ళు– ఇంట్లో పట్టించుకునేవాళ్ళు లేక ఎవరెప్పుడొస్తారో. ఎప్పుడు వెళ్తారో తెలియకుండా సత్రంలాగా ఉంటుంది. నా తరువాతది చెల్లెలు పద్మజ– రెండో చెల్లెలు వనజ దాదాపు ఇద్దరికీ సినిమాలపిచ్చి– ఇంట్లో అమ్మకి సాయం చేద్దామన్న ధ్యాసకూడ ఉండదు. ఇక మగపిల్లలు సరేసరి కేరాఫ్ రోడ్స్...."

బయటెక్కడో ఆడుకుంటున్న మగపిల్లలు పరిగెత్తుకొచ్చారు. "అన్నయ్యా" అంటూ– వాళ్ళతల రేగిఉంది– తైల సంస్కారం లేదు.

"ఆకలి"– అంటూ చిన్నచెల్లెలు వనజతో సహా అందరూ ఏడుపు మొహం పెట్టారు.

"సరే ఇప్పటికైతే బ్రెడ్ తీసుకురా. తరువాత అన్నం క్యారేజి తెస్తాను. ఇవిగో డబ్బులు" అంటూ తమ్ముడు రవికి డబ్బులిచ్చాడు రమేష్.

రవళిని అందరూ ఆశ్చర్యంగా చూస్తున్నారు. వనజ రమేష్‌ని రహస్యంగా అడిగింది "వదిననా అన్నయ్యా" అని.

"అవునుగానీ వెళ్ళి వదినకు పంచదారడబ్బా ఎక్కడుందో వెతికియ్యి" అన్నాడు. ఏకళనుందో డబ్బాలు వెతుకుతున్న రవళికి పంచదారడబ్బా అందించింది. మొత్తానికి కాఫీ తయారైంది.

"రవళి! నీకిప్పటికే ఆలస్యమైంది. నువ్వింటికి వెళ్ళిపో. అక్కను నేను హాస్పిటల్‌కు తీసుకు వెళ్తాను." అన్నాడు రమేష్.

"నేనూ హాస్పిటల్‌కు వస్తాను- దార్లో నూ ఇంట్లో చెప్తానులే"- ఆ కుటుంబం తనదిగా, ఆత్మీయతాభావం నెలకొంటున్నా- తల్లికీ, తండ్రికీ పట్టని ఆ సంసారమంటే కోపంగాకూడా ఉంది రవళికి. ఇష్టం వచ్చినట్లు పిల్లల్ని కనడమే హక్కుగా బాధ్యతలు అవసరం లేని విషయంగా స్పష్టపరుస్తోందా ఇల్లు. మిగిలిన పిల్లల విషయంకూడా పట్టనట్లుండడం రమేష్‌కి కూడా అలవాటయి పోయినట్లుంది. అయినా కూతురుతో సమానంగా తల్లికంటూంది. ఆవిడకేం అనిపించదేమో"- అని విస్తుపోయింది రవళి.

సావిత్రికి కాస్త చాలాకష్టమైంది. పెద్దప్రాణాన్ని దక్కించి, మృతశిశువును బయటకు తీశారు డాక్టర్లు.

రవళి ఆఫీసుకి సెలవుపెట్టి హాస్పిటల్‌లో కావల్సినవి దగ్గరుండి చూసింది.

రవళి, రమేష్ పెళ్ళి చేసుకుంటారని అతడు చెప్పకముందే ఇంట్లో అందరకీ తెలిసి పోయింది. పిల్లలంతా 'ఒదినా' అనే పిలుస్తున్నారు. ఆమె ప్రదర్శించే ఆత్మీయత, అభిమానం అందరికీ కొత్త లోకంలోకి వెళ్ళినట్లుంది. సావిత్రమ్మతోబాటు రాజ్యలక్ష్మి కూడ ఆపరేషన్ చేయించుకుంది. అబ్బాయి పుడ్తేనే ఆపరేషన్ చేయించుకుంటానన్న మూర్ఖత్వాన్ని సడలించింది.

సావిత్రమ్మలోకూడా ఇన్నాళ్ళు తప్పుచేశానన్న భావన ముల్లులా పొడుస్తుంటే అర్ధ్రనయనాలతో రవళికి కృతజ్ఞతలు తెలుపుకుంది.

రవళి తన ఇంట్లో అడుగుపెడితే ఈ ఇంటి అస్తవ్యస్త పరిస్థితి మరిపోయి ఒకదారికొస్తుంది. అని రమేష్‌కి పూర్తిసమ్మకం కుదిరింది.

X X X

"ఏమిటో శ్రీవారు తదేకంగా ఆలోచిస్తున్నారు- ఓ! క్యాలండరు చూస్తున్నారా ?" అంది రమేష్ భుజంమీద చెయ్యివేస్తూ........

"క్యాలండర్లో పాప ముద్దుగా ఉందికదూ !" రమేష్ మాటలకు మధ్యలో అడ్డొస్తూ "స్టాప్" అంది రవళి. అర్థం కానట్టు చూశాడు రమేష్.........

పక్క టేబుల్‌మీదున్న వారపత్రిక తెరచి కుటుంబనియంత్రణకు 'నిరోధ్' ఎడ్వర్టయిజ్‌మెంట్ ఉంది, తీసి చూపించింది.

"ప్లీజ్- ఒకపాప...."

"నో- ఇప్పుడేకాదు.... ఈ అడ్వర్టయిజ్‌మెంట్ పూర్తిగా చదవలేదా ...."

"ఓహో ! ఇది కుటుంబ సంక్షేమ రవళి కాబోలు"- అంటూ ఆమెను అనురాగంగా దగ్గరకు తీసుకున్నాడు రమేష్. ఆత్మీయంగా అతన్నల్లుకుపోయింది రవళి, (యోజన మాసపత్రిక అక్టోబర్ '83)

రంగయ్య మంచుని వున్నాడు.

గడ్డం కింద చేతి కర్ర మోపు చేసి, కర్రకి కాలు మెలికేసి వీధిలో గుమ్మానికడ్డంగా మంచుని వున్నాడు.

నిలబడ్డ రంగయ్య, తోకమీద మంచున్న పాములా వున్నాడు.

"పంతులుగారో!" అని కేకేశాడు రంగయ్య.

అది ఉరుములాంటి కేక.

పగబట్టిన పాము బుసలాంటి కేక.

ఇంట్లోంచి సమాధానం రాలేదు.

కర్ర మీదకి వంగి మంచున్న రంగయ్య కళ్ళు ఇంట్లోకి చీల్చుకుంటూ చూశాయి. మనిషి అలికిడి లేదు.

"పంతులుగారో" మళ్ళీ పిడుగులాంటి కేక.

ఆంబోతు రంకెలాంటి కేక.

లోపలున్న పంతులు ఉలిక్కిపడ్డాడు. కిటికీలోంచి చూశాడు. వాకిట్లో పది తలల నాగుపాము బుసలు కొడ్తున్నట్టు రంగయ్య. రంగయ్య కళ్ళు కణకణలాడుతు

తోల్తున్నావే! మిగిలిన గింజలు తిండికి చాలకపోతే పిల్లా పాపా గంజి తాగి గడుపుకుంటూ వచ్చామే? మవ్వెన్నడూ అయ్యో అనలేదే! నీ జమ ఆపలేదే!

'నీ బాకీ శాపమై నా బతుకు బూడిద చేసింది గదా! నిన్నెప్పుడన్నా పల్లెత్తు మాటన్నానా! ఇంటి దానికి, నగల మాట దేవుడెరుగు కాస్తంత మంచి చీర కొనెరుగుదునా? నా ఇల్లాలి మెళ్ళో కంటె ఎప్పుడు నీ కంట బడిందో మరునాటేడే నీకు జమ అయిపోయిందిగదా! అప్పటికీ ఆ బాకీ తీరలేదా? అల్లుడొచ్చినాడు కూడా అడ్డెడు గింజలు ఇంట్లో లేకుండా నీ ఇంటికి చేరేశానే! అయినా నీ బాకీ తీరలేదా? నా కర్మని, దేవుణ్ణి అనుకొన్నానే కాని, నిన్ను తప్పుపట్టానా? ఇయ్యాళ బాకీ మొత్తం కట్టమని నా ఎద్దుల్ని జప్తు చేసి నా కాళ్ళూ, చేతులూ నరుకుతావా? పొలం దున్నకుండా నే బతగ్గలనా? ఇయ్యాళ నా ఎద్దుల్ని లాక్కుని రేపు నా పొలం లాక్కుందామనుకుంటున్నావు కదూ! నా నేల నాది. నా పొలం నా వూపిరి. నేనొదల్ను. నీ గుండెలు చీలుస్తా! రా! బయటకు రా! '

"పంతులుగారో!" బయట నుంచి ఆకాశం ఫెళ ఫెళ మన్నట్టు పెద్దగా కేక. పంతులికి తెలిసిపోయింది. రంగయ్య ఇవ్వాళ తన్ని మింగేస్తాడు. చీల్చి నెత్తురు తాగుతాడు. ఇంకో మార్గం లేదు. రంగయ్యకి లొంగిపోవలసిందే. పంతులు బయటకొచ్చాడు. గుమ్మానికడ్డంగా




న్నాయి. పంతులుకి గుండె దడదడ కొట్టుకుంది. పిల్లని పంపించి, 'స్నానం చేస్తున్నారు. అరుగు మీద కూర్చోమనవే' అని చెప్పాడు.

పిల్ల చెప్పినా రంగయ్య కూర్చోలేదు. కర్రకి కాలు మెలికేసి అలాగే గుమ్మానికడ్డంగా మంచున్నాడు. పంతులు స్నానం ఇందాకనే అయిపోయింది. రంగయ్యని అలా చూస్తుంటే ఒళ్ళంతా చెమటలతో తడిసిపోతోంది. అతనికి ఎదురుగా వెళ్ళటానికి కాళ్ళు వణుకుతున్నాయి. అరగంటయింది. రంగయ్య కదల్లేదు. అలాగే చూస్తున్నాడు. ఆ చూపుల్లో కసి! పగ! ఆ చూపులు కత్తులు పొడిచినట్టు పొడుస్తున్నాయి. పంతుల్ని కింద పడేసి గుండెల మీద కెక్కి గొంతు పిసుకుతూ అడుగుతున్నాయి.

'ఏమయ్యా పంతులూ! నన్నూ, నా కుటుంబాన్నీ నాశనం చేసింది చాలక నా చేతులిరగ్గొడతావా! నేనేం తప్పు చేశానయ్యా! నేల నమ్ముకున్న వోణ్ణి! అప్పుకింద నా ఎద్దుల్ని జప్తుచేసి నా చేతులు నరుకుతావంటయ్యా!

అయినా పంతులూ, ఎప్పటి బాకీ అయ్యా అది. మా అయ్య చేసిన బాకీ కాదూ! అయ్య కిచ్చిన మాట కోసం ప్రతి ఏడూ నీ బాకీకి జమేస్తున్నానే! పండిన పంటలో మూడొంతులు కళ్ళం నుంచే నీ ఇంటికి

మంచున్న రంగయ్య మాట్లాడలేదు. ఇదేమని అడగలేదు. పెదవి విప్పలేదు. ఉచ్ఛ్వాస నిశ్వాసాలు బుసలు కొడ్తుంటే పంతులు కళ్ళలోకి చూశాడు. పంతులు రంగయ్యవైపు చూడకుండా అన్నాడు "రంగయ్యా! నువ్వింత కష్టపడతావంటే నీ ఎద్దుల్ని తోలుకొస్తానా! మీ నాన్న చేసిన బాకీ కదా! పూర్తిచేస్తే చచ్చిన ఆయన ఆత్మ శాంతిస్తుందని...సరే...ఇచ్చినంతే చాలు. ఇన్నాని వాళ్ళని పీడిస్తానా...ఇదుగో నోటు బాకీ చెల్లినట్లే అనుకో...నీ ఎద్దుల్ని నువ్వు తోలుకెళ్ళు..."

రంగయ్య కర్ర వదిలేసి చతికిలబడ్డాడు. తాచు పాములాంటి రంగయ్య పసిపిల్లవాడైపోయాడు. కరిగి నీళ్ళయిపోయాడు. ఆవు అంత అమాయకమైపోయాడు. కుక్క పిల్లయిపోయాడు. ఈగైపోయాడు. దోమైపోయాడు.

కళ్ళ నీళ్ళు ధారలవుతుంటే చేతులు జోడించి అన్నాడు- "అయ్యా! ధర్మ పెబువులు, నా ఎద్దులు నాకిప్పించారు చాలు. ఎప్పటిమల్లే బాకీ జమేసుకొండయ్యా! మా అయ్య బాకీ తీర్చకుండా వుంటానా! నేను పోతే నా కొడుకు చేత బాకీ తీర్చేట్టు వొట్టేయించుకొని పోతానయ్యా! కాస్త కనిపెట్టి వుండండయ్యా! చాలు" అంటూ వంగి వంగి దణ్ణాలు పెడుతూ ఎద్దుల్ని తోలుకు వెళ్ళిపోయాడు.

*



పిప్పళ్ల సూర్యప్రకాశరావు
MORGANTOWN
WEST VIRGINIA.

"దొంగ!"

"దొంగ!"

"పట్టుకోండి!"

"పట్టుకోండి!"

అరుస్తూ అప్రయత్నంగా తనూ పరుగెత్తింది కరుణ. పట్టుమని పది అడుగులు వేసిందో లేదో దొంగను అందుకుంది. పట్టుబడింది ఎవరో కాదు-తన బాగ్‌తో మరో స్త్రీ!

కిళ్ళీ దుకాణం దగ్గర సిగరెట్లు కొంటున్న శ్రీధర్, నడి బజార్లో పగటిపూట పెళ్ళాం పరుగు పందెం చూసి హడలెత్తి తనూ పరుగెత్తాడు.

"ఏమైంది కరుణా?" అని అడిగాడు ఒగురుస్తూ.

"మీరటు వెళ్ళారా! ఈ మనిషి మన బాగ్‌ని తీసుకుని పారిపోతుంటే పట్టుకున్నాను."

పట్టుబడిన ఆమెకు పాతిక సంవత్సరాలుండవచ్చు. కాయకష్టం చేసుకు బ్రతికే మనిషిలాగానే వుంది.

పరికించి చూసాడు శ్రీధర్.

మైగాడ్!

గర్భిణీ కూడా!

నడి బజార్లో యింతమంది తిరుగుతుండగా దొంగతనం చేయడం?

నిజంగా పారిపోవాలని ప్రయత్నించినా గర్భిణీ స్త్రీ పారిపోగలదా!

"ఏటి బాబు ఆలోసిత్తున్నారు! మీరటు ఎల్లారు కిల్లీ కొట్టు దగ్గిర్కి. అమ్మగారు యిటు తిరిగి ఏటో కొంటున్నారు. ఈ ఆడమడిసి అమ్మగారి సేతిలోని సంచీని లాక్కుని లగెత్తబోతుంటే అమ్మగారే ఎనకాలే ఎల్లిపట్టుకున్నారు" అంది ఓ ముసలమ్మ అంతా గమనించిన దానిలా.

"ఏయ్ పిల్లా! నీ పేరేంటే!" మొట్టింది ముసల్ది.

"గౌరి" అని ఏడుస్తూ చెప్పింది.

కరుణ బేగ్ తెరిచి చూసింది. వెండి కుంకుమ భరిణె, జార్జెట్ చీర, స్నో, పౌడరు అన్నీ ఉన్నాయి. అపుడే కొన్నవి.

"పోన్లెండి! ఆడది విడిచి పెట్టేయండి" అంది కరుణ.

స్త్రీ పురుష సమానత్వము గురించి మహిళాపత్రికలను వ్యాస పరంపరలతో ముంచెత్తుతున్న భార్యామణి కరుణ అలా అనటం ఆశ్చర్యమేసింది శ్రీధర్‌కు. చిన్నగా నవ్వి సరేలే అన్నట్లు తలూపాడు.

"ఇటువంటోళ్ళని యిడిసి పెట్టకూడదు తల్లీ! పోలీసుల కప్పచెప్తే గాని బుద్ధిరాదు" అంది ముసల్ది.

చుట్టూ చేరిన జనంలో రెండు పార్టీలయ్యాయి.

ఒకటి - ఆడది, అందునా వట్టి మనిషి కాదు, విడిచిపెట్టేయాలి.

రెండోది-ఆడదైతేనేం? మగాడైతేనేం? దొంగతనం- దొంగతనమే. పోలీసులకు అప్పచెప్పాలి.

మరి కొంతమంది చేరారు. కామెంట్లు విసరటానికి.

"అరేయ్, దాని కడుపు బానలా వుందేమిట్రా?"

"ఇటువంటి ముండలు ఒకడితో పడుకుంటారేమిటి మరి?" అన్నాడొకడు రహస్యం పసికట్టేసినట్లు.

చుట్టూ చూసింది కరుణ.

అలగాజనం ఎవరూలేరు. ఇస్త్రీ మడతల బట్టల్లో ఇరుక్కుపోయిన యిరుకు మనసుల వాళ్ళే!

అంతా అయిపోయిన తర్వాత సినిమాలోలాగ పోలీసు వచ్చాడు. బజారు కదామరి ఏడుకొండలు టోపీ సర్దుకుంటూ వచ్చాడు.

కుడిచేతిలోని కర్రతో ఎడం చేయి అరచేయిని తీవిగా కొట్టుకుంటున్నాడు.

గౌరి "బాబుగారూ!" అంది. మాటలు పెగలలేదు. శ్రీధర్‌కు తెల్సు ఆమె ఏమనగలదో.

'బాబూ తప్పయింది, ఇంకెప్పుడూ చేయను. పోలీసులకు అప్పచెప్పకండి. లెంపలు వేసుకుంటాను. గర్భిణీ స్త్రీని కూడా' అంటుంది.

"నాను దొంగను. అమ్మగారి సేతులున్న సంచిని ఎత్తుకెల్తుంటే అమ్మగారే నన్నట్టుకున్నారు. మీ కాళ్ళకు మొక్కుతాను. నన్ను పోలీసుల కప్పసెప్పండి. నన్ను జైల్లో పెట్టించండి" అని బావురుమంది.

షాక్ తిన్నారు శ్రీధర్, కరుణ కూడా! పోలీసుల కప్పజెప్ప మంటుంది, జైల్లో పెట్టించ మంటుంది. కొంపదీసి పిచ్చిది కాదుగదా!

"అలా సూత్తారేంటమ్మా! ఉన్నదున్నట్టు సెప్పేయండమ్మా పోలీసు బాబుకి. ఇటువంటి ముండల్ని యిడిసిపెట్టకూడదు." ఎగదోసింది ముసల్ది.

ఏడుకొండలు గొంతు సవరించుకుని "ఈ సంచి మీదేనా?" అన్నాడు కరుణ చేతిలోని బాగ్‌ని లాక్కున్నట్టుగా తీసుకుని. కాదు అంటే ఏడుకొండలు చేతిలో వున్న సంచి గోవిందా అయిపోతుందేమో! అవును అంటే పోలీసు స్టేషను, స్టేట్‌మెంట్, కోర్టు —అన్నిటికంటే కడుపుతో వున్న పేదరాలి బ్రతుకు జైలుపాలు!

"అవును మాదే" అంది కరుణ.

"ఈ మనిషి దొంగిలిస్తుండగా మీరు చూసారా?"

"నే చూశాను బాబూ! నాను దూరంగా నించుని ఈ దొంగ ముండ ఏం సేత్తుందో అంతా గమనిత్తూనే వున్నా. బాబుగారు అటెల్లారు. అమ్మగోరు యిటు తిరిగి యేటో కొంటున్నారు. లటుక్కున బాగ్ నాగేసుకుని లగెత్తుతుంటే ఈ యమ్మే దాన్నట్టుకుంది."

"నీ పేరేమిటి?"

"పైడమ్మ." నెమ్మదిగా చెప్పింది ముసల్ది.

"స్టేషనుకి, కోర్టుకి రావాల్సి వత్తాది తెల్సా?"

"నువ్వు తీసుకెళ్ళాలిగాని జైలుకొత్తా తెల్సా - నిజం సెప్పటానికి" అని గారపళ్ళు బయటపెట్టి అలా నవ్వింది పైడమ్మ.

ఒక ఆడది అలా అనగలిగింది గానీ- పోలీస్ స్టేషను, కోర్టు, జైలు-మూడు మాటలు వినగానే పిడుగులు పడ్డట్టు జనం అంతా బెకబెకమంటూ పారిపోయారు.

"మీరంతా స్టేషనుకు రావాలి. సార్, మీరు కూడా." ఏడుకొండలు తీవిగా లాఠీ వూపుకుంటూ గౌరిని, పైడమ్మను తీసుకు వెళ్ళాడు. వెనకనే శ్రీధర్ కరుణ కూడా వెళ్ళారు.

లోపలి గదిలో ఇనస్పెక్టరు ముందు స్టేట్ మెంట్లు రికార్డు యిన తర్వాత శ్రీధర్ దంపతులు వస్తుంటే "అమ్మ గోరు!" పిల్చింది గౌరి లాకప్‌లోంచి.

"మీరు చేసిన సాయం జనమ జనమలకీ తీర్చుకోలేను. మీ వాలకం సూసి పోలీసుల తప్పు జెప్పరని భయపడిపోనాను. కోటి దణ్ణాలమ్మా!" అని చెయ్యెత్తి నమస్కరించింది.

కడుపులో చేయిపెట్టి కెలికి నట్లయింది కరుణకు.

"పైడమ్మత్తా!" పక్క నుండి కళ్ళొత్తుకొంటున్న పైడమ్మను పిల్చింది గౌరి.

"అత్తా! నువ్వెవరివో నే నెవర్నో కొన్నెల్లకితం వరకూ తెలియదు. మనిద్దరి పరిచయం పేవ్‌మెంట్ల మీద పక్క పక్కన పడుకోడమే. వెంకడుబావ జైలు కెళ్ళినప్పటి నుంచి నన్ను కన్న కూతుర్లాగ సూసుకున్నావు. అతి రికి ఈ సాయం కూడా చేసావ్. నా సెర్మంతో నీకు చెప్పులు కుట్టిచ్చినా తీరదు నీ సాయం. ఏ విధంగా ఏ ఋణం తీర్చుకో గల్ను."

"వూరుకోవే. ఏ విధంగానో చెప్పనా? పసిదంటి బిడ్డను జైల్లో కని తీసుకురావె. అది సాలే ఈ ముసల్దాన్కి. నా ఒంట్లో పూర్తిగా పోనాది ఓపిక. రోజు కూడుతో పాటు నీకు బోల్డు మందూ మాకూ అవసరం. టానిక్‌లూ కావాలి. అప్పుడప్పుడు డాట్టరుబాబు సూడాలి.

"నీకు కూడే సరిగ్గా పెట్టలేక పోతున్నా. ఇయన్నీ ఎక్కడికని తేను? అన్నీ అమరాలంటే మన లాటోళ్ళకు జైలే గతి!

"ఐనా ఇదెక్కడన్యాయమే. తప్పు చేసిన ఎంకడ్ని మువ్వా ఇలా మేపుతున్నారు. అణ్ణి కట్టుకున్నందుకు నిన్ను మలమల మాడి పొమ్మంటుండారు. ఆడు చేసిన దాన్కి శిక్ష నీకా? అయినా బెంగెట్టుకో మాక.

"రాముడి పెళ్ళాం లేదూ? అదేనే రివ్వా రాముడి పెళ్ళామే. అదీ నీ లాగే కడుపుతో వుండగా జైలు కెళ్ళి దొండ పండులాంటి బిడ్డతో బయటకొచ్చింది. జైలు పాలు చేసావని ముసల్దాని మీద కోప పెట్టుకోమాక" అని గౌరిని కావలించుకుని బావురుమంది పైడమ్మ.

కళ్ళు పణికాయి కరుణకు.

కళ్ళు తేలవేసాడు శ్రీధర్. •



("విజయ" నుండి
[illegible])




బహుమతి కార్టూను.

Rated "One of the Best" Indian Restaurants in New Jersey by the *New York Times* & "Very Good" by the *Star Ledger*

# CHAND PALACE

**79 Washington Street (Rt. 24 W.) Morristown**

**539-7433**

FINE EXOTIC INDIAN CUISINE
A MAGICAL DINING EXPERIENCE
**Featuring Seafood • Vegetarian • Meat Dishes**
Prepared With Mild, Medium Or Hot Spices
Discover & Enjoy The Exotic New Flavors From Our Tandoor (Clay) Oven

Open For Dinner 7 Days
Open For Lunch Mon-Sat 11:30am - 2:30pm
We Arrange For Private Parties, Birthdays, Weddings
Full-Service On & Off-Premise Catering
Parties & Corporate Functions - All Occasions
Complete Take-Out Service




**50% OFF**
**Second Dinner of Equal or Lesser Value (Minimum 2 Dinners)**
With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

**$3 OFF**
**Any Luncheon Check of $10 or More. Buffet Excluded**
With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

**$3 OFF**
**Any Take-Out Order of $10 or More**
With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

న్యూజెర్సీ కథల పోటీలో 150/- ల బహుమతి పొందిన కథ

# రాతివనం

—సలీం

పక్క గదిలోంచి పదిహేనేళ్ళ వంశోద్ధారకుడి గొంతు తారస్థాయిలో విన్పిస్తోంది.

"వంద రూపాయలు అర్జెంట్‌గా కావాలి మమ్మీ" అంటున్నాడు వాడు.

"అంత డబ్బు నీకెందుకురా?" అరుస్తున్నట్లే మాట్లాడుతోంది శ్రీమతి.

"ఎందుకంటే ఏంచెప్పను? నాకవసరం అంతే" మొండిగా ఖరాఖండిగా చెప్తున్నాడు.

నేను రంగప్రవేశం చేయక తప్పదనిపించింది.

చాలా ప్రశాంతంగా ఇద్దరి దగ్గిరకూ నడిచి, శ్రీమతి పక్కకెళ్ళి నిలబడ్డాను.

"నీ ఎదురుగానే ఉన్నారుగా. నాన్నగారినే అడుగు" అంది తను.

"ఆయనకు విన్పించేట్లే ఇందాకట్నుంచీ అడుగుతున్నాగా" అన్నాడు మా వంశాంకురం - నావైపు నిరసన చూపొకటి చూసి.

గుండెల్లో ముల్లులా గుచ్చుకుందా చూపు.....

అయినా సౌమ్యంగా "ఎందుకో మాకు చెప్పకూడని విషయమా" అన్నాను కావాలనే వ్యంగ్యంగా.....

వాడు నావైపోసారి - వాళ్ళ అమ్మవైపోసారి మార్చిమార్చి చూశాడు.

"ఏనాటికైనా మీకు తెలియాల్సిన విషయమే కదా. నాగుండెల్లో అగ్నిగుండంలా మండుతోన్న ఈ నిజం బైటపడక మానుతుందా - పాతకాలం నాటి, తుప్పపట్టిన మీ ఛాందస భావాల్ని మసి చేయక మానుతుందా".

నాకు క్షణం కళ్ళుతిరిగాయి. వృత్తిరీత్యా లాయర్‌నైన నేను "మండేనిజం"లాంటి పదాల్ని మచ్చుకైనా తట్టుకోలేను.

అర్ధాంగివైపు చూశాను. ఆవిడ ఆశ్చర్యంతో - బొమ్మలా - వాడివైపే చూస్తోంది - అనిమీలిత నేత్రియై.

"ఏవిట్రా - నువ్వు మాకు పుట్టలేదని ఏ అడ్డమైన వెధవైనా కూశాడా" అన్నాను.

"అవన్నీ పాత సినిమాల్లోని అరిగిపోయిన సెంటిమెంట్స్ డాడీ. నాకు డబ్బుకావాలి. నాకిష్టమైన, ప్రియమైన శైలజ బర్త్‌డే రేపు. ప్రజంటేషన్ కొనాలి".

"ప్రియమైన శైలజ" అని పలికేటపుడు వాడి కళ్ళు అరమోడ్పులయ్యాయి - పరమాత్మ సాక్షాత్కారంతో ఆత్మచెందే అనుభూతి పొందుతున్నట్లు.

"శైలజ ఎవ్రరా?"

"ఎవరని చెప్పను డాడీ - నా జీవన వనంలోకి కాలూనిన ఆమని అని చెప్పనా - నిబిడాంధకారం లాంటి నా జీవితంలో తటిల్లతలా విరిసిన అద్భుతమైన ఓ మెరుపు పూవని చెప్పనా - నా హృది వీణను మధురంగా మీటుతున్న మహా వైణికురాలని చెప్పనా - నా ప్రాణమనీ - శ్వాస అనీ - సర్వస్వమనీ - ......"

"కవిత్వం కాదురా - ఎవరా అమ్మాయి"

"కవిత్వమా - మీకు కవిత్వంలా విన్పిస్తూందా - కాదు డాడీ - నా హృదంతరాళాల్లోంచి ఉబికి వస్తున్న నిజాల నిర్నిద్రగానాలు - నీరవ నిశ్శబ్ద నిశీధిలో ఆకాశం మీంచి అలవోకగా నా గుండెల మీద తొణికిన తుహిన కణం లాంటి ఆమె ప్రేమ నాకు దేవుడు ప్రసాదించిన అపురూపమైన వరం."

తీయని కలకంటున్నట్లు కళ్ళు మూసుకుని మరీ చెప్తున్నాడు వాడు.

నా మెదడులోంచి మిస్సైల్స్ దూసుకుపోతున్నట్లు - శతఘ్నులు ఫెఠేల్మని పేలుతున్నట్లు - ఆసరా కోసం మా ఆవిడ భుజాన్ని పట్టుకున్నాను.

"ప్రేమా-నీ వయసుకి ప్రేమ ఏవిట్రా" శక్తిని కూడదీసుకుని అడిగాను. అగాథంలోంచి వస్తున్నట్లు బలహీనమైన నాగొంతు -

"ప్రేమకు వయసుతో పనేమిటి డాడీ - మా ప్రేమ ఈ తుచ్ఛమైన నిగళాలను ఏనాడో తెంపుకుని విశాలాకాశంలో విహంగంలా విహరిస్తోంది. మా ప్రేమ పవిత్రమైనది. అనిర్వచనీయమైనది. అజరామరమైనది."

"నోర్మూయ్ - ఏవిటా వాగుడు" భార్యామణి కసిరింది. ఆవిడ భుజం నా చేతి కింద సన్నగా వణకటం నాకు స్పష్టంగా తెలుస్తూనే ఉంది.

"నాకు తెలుసు మమ్మీ మీరిలా మా ప్రేమని నిరాకరిస్తారనీ - దాన్ని త్రుంచేసే ప్రయత్నం చేస్తారనీ - తరతరాలుగా చరిత్ర చెప్తున్న నిజం యిదే. నేను చేప్పేది కూడా మీరు జాగ్రత్తగా వినండి. ప్రపంచం అంతా ఒక్కటై నిలిచినా - హరిహరాదులడ్డొచ్చినా - మమ్మల్ని విడదీయలేరు మమ్మీ - మా హృదయాలు ఏనాడో కలిశాయి - మా శరీరాలు ......."

"ఆపురా" నీర్సంగా అనేసి అక్కడే కూలబడిపోయాను.

"నన్నాపకండి. చెప్పనివ్వండి. మా శరీరాలు విడిపోయినా మా ఆత్మల్ని మీరు విడదీయలేరు".

"హమ్మయ్య - ఎంత భయపడి చచ్చానో - శరీరాలు కూడా కలిశాయంటాడేమోనని - కొద్దిగా ఓపిక వచ్చింది. లేచి నిలబడపోయాను.

"శైలజ నాన్నగారు - అదే, నా కాబోయే మామగారు - తన కూతురు ఓ ప్లీడర్ కొడుకుని ప్రేమించడం కంఠంలో ప్రాణం ఉండగా ఒప్పకోరని తెలుసు. ఆయన జడ్జిగారు కదా - అయినా సరే ... నేను శైలజనే భార్యగా పొంది తీరుతాను"

నాకు "జడ్జిగార"నే పదం విన్నప్పుడే స్పృహతప్పింది.

* * * * *

రాత్రంతా ఆలోచనలతో నిద్రలేని నాకు ఉదయం వాడు స్కూలుకు వెళ్తున్నప్పుడు నడిచిన నడక చూసి చప్పన స్ఫురించింది. ఆ నడక ఎక్కడో చూసినట్లు. ఓ అరగంట బుర్ర బద్దలు కొట్టుకున్నాక గుర్తొచ్చింది. అది ఓ తెలుగు సినిమాలో ఓ కుర్ర హీరో నడక అని.

చాలా రోజులైంది తెలుగు సినిమాలు చూసి —

వరుసగా మూడు రోజులు మూడు సినిమాలు చూశాను - అన్నీ ఆ హీరో నటించిన తెలుగు సినిమాలే.

ఒక దాంట్లో ఆ హీరో ఓ ఫ్యాక్టరీలో కార్మికుడు. తన ఫ్యాక్టరీ యజమాని కూతుర్ని ప్రేమిస్తాడు. అన్ని అడ్డంకులూ అధిగమించి ఆ అమ్మాయిని పెళ్లి చేసుకుంటాడు. మరో సినిమాలో ఓ ఖైదీని జైలర్ కూతురు ప్రేమిస్తుంది. యింకో సినిమాలో ఓ పాలేరు భూస్వామి కూతుర్ని ప్రేమిస్తాడు. ఈ మూడు సినిమాల్లో కూడా హీరో వయసు పదిహేడు - హీరోయిన్ వయసు పదహారు అని చెప్పడానికి పాటలో - మాటలో - సింబాలిక్ షాట్స్ ఉన్నాయి. అన్నిట్లోనూ దాదాపు మా పుత్రరత్నం మాట్లాడిన డైలాగ్స్ ఉన్నాయి.

ఇకనుంచి వీడిని తెలుగు సినిమాలు చూడకుండా కట్టుదిట్టం చేయాలని నిర్ణయించుకున్నాను.

భోజనాలయాక శ్రీమతి టీవీ పెడితే చూస్తూ కూచున్నాను. "చాలా మంచి నాటకం ఉందండీ ఇపుడు" అంటూ శ్రీమతి పక్కన వచ్చికూచుంది. నాటకం ప్రారంభమైంది. అందులో హీరో రిక్షా తొక్కుతుంటాడు. రోజూ తన రిక్షాలోనే తాసిల్దారుగారి అమ్మాయిని కాలేజీకి తీసుకెళ్తుంటాడు. వాళ్ళ మధ్య ప్రేమ చిగురిస్తుంది.

"రోషీ - క్షితిజం దగ్గిర నింగీ నేలా సంగమంలా మన కలయిక చాలా అపురూపమైనది." అంటున్నాడు హీరో రిక్షా పెడల్ మీద ఓ కాలు, నేల మీద ఓ కాలు పెట్టి. వాడికింకా మీసాలు కూడా సరిగా వచ్చినట్టు లేదు. నాకు కొద్దిగాకళ్ళుతిరిగాయి.

వెంటనే లేచి వెళ్లి టీవీ ఆపేశాను, రేపు దీన్ని తప్పకుండా సగం రేటుకైనా సరే అమ్మేయాలని నిర్ణయించుకుని.

పడక మీద మేను వాల్చాను ఏమీ తోచక. పక్కనే ఉన్న తెలుగుపత్రిక ఒకటి చేతిలోకి తీసుకున్నాను. యథాలాపంగా ఓ కథ తిరగేశాను. ఆ కథలో హీరో ఓ కాలేజీలో ప్యూను. కాలేజీ ప్రిన్సిపాల్ కూతుర్ని ప్రేమిస్తుంటాడు. ఓ రోజు పార్కులో ఆమె చేయి పట్టుకుని "ప్రియా - నీ ప్రేమామృతాన్ని గ్రోలి పరవశించిన నా మది గండుతుమ్మెదలా ఝుమ్మని నాట్యం చేస్తోంది. నీ వలపు తలపుకు - ఓ తీయటి పిలుపుకు - నా తనువు ఝుల్లుమని... "

నాకేమీ కన్పించటం లేదు - ఏమీ విన్పించటం లేదు. బహుశా స్పృహ తప్పి ఉంటుంది.

# ఆడపిల్లనే కంటాను...

- యస్.కె.నాగేశ్వరరావు (నూజివీడు)

కథల పోటీలో 150/- బహుమతి పొందిన కథ)

ఆమె తీసుకున్న నిర్ణయం ఆ కొబ్బరి చెక్కల వంశాన్ని కుదిపి పారేసింది!

"నీకేమీ పిచ్చిపట్టలేదు కదా! తెలిసే తీసుకున్నావా ఈ నిర్ణయం?"

వసంతను రెండు చేతుల్తో పట్టుకొని కుదుపుతూ గద్దించేడు రవీంద్ర.

"చాలా చిన్న విషయం ఇది. దీనిక్కూడా ఇంత మంకుపట్టుదలెందుకు?" అన్నాడతను.

ఆ ఇంట్లోవాళ్ళంతా అదో వింత దృశ్యంలా చూస్తున్నారు!

రవీంద్ర తల్లి కోడలిపై నిప్పులు కురిపించే కళ్ళతోన్నూ, వసంత మామగారు దానికి ఆజ్యం పోస్తూనూ చూస్తున్నారు.

"అయ్యో.. అయ్యో.. ఈ ఇంటి కోడలివి నువ్వు! అసలీ ఇంటి గురించిగానీ, ఈ ఇంట్లోవాళ్ళ వంశ చరిత్ర గురించిగానీ తెలిసే మాట్లాడుతున్నావా? కోనసీమ మొత్తంకి కొబ్బరి చెక్కల వంశంగా పేరుపడ్డ వంశం ఇది. ఈ ఇంటి కోడలివయ్యి ఈ గడప తొక్కడమే నీ అదృష్టం. ఇహ నువ్వు మగపిల్లలిద్దర్ని కని వంశ ప్రతిష్ట నెలబెట్టాలిగానీ.. తగుదునమ్మా అంటూ ఆడపిల్లను కంటానంటావా?..."

తల్లి గొంతు పెరగడంతో తను కాస్త ఆ సీన్ నుండి తప్పుకున్నాడు రవీంద్ర.

వసంతను తల్లి దార్లో పెడుతుందని తెలుసు.

ఆ ఇంట్లో రవీంద్ర కడపటివాడు.

అతనికి ముందు అన్నయ్య.

అతనికీ ఇద్దరే మగపిల్లలు పుట్టారు!

అలా అనేకంటే అతని తల్లే అలా చేసిందంటే బావుంటుంది.

ముందు పిల్లాడికీ తర్వాత పిల్లాడికీ మధ్య పుట్టాల్సిన ఆడపిల్లని పుట్టీపుట్టక ముందే మంత్రసాని సహాయంతో అంతం చేసేసింది.

తమ వంశంలో అటు ఏడు తరాలూ, ఇటు ఏడు తరాలూ అంతా ఇద్దరేసి మగపిల్లల్ని మాత్రమే కనాలనీ, అలా అయితేనే కొబ్బరి చెక్కల వంశ గౌరవం నిలుస్తుందనీ నమ్మకం.

చూడ్డానికీ, వినడానికీ ఇదో వింత విషయం అనిపించినా ఇది ఆ ఇంట జరుగుతున్న తరతరాల సత్యం.

** ** **

ఉదయం వసంతను ఆస్పత్రికి తీసుకువెళ్ళినప్పటి నుండీ ఆమె ప్రవర్తనలో మార్పును గ్రహిస్తున్నాడు అతను.

అన్నీ తెలిసి కూడా ఎందుకిలా మూర్ఖంగా ప్రవర్తిస్తోంది?

స్కానింగ్‌లో లోపల వున్నది ఆడ శిశువని డాక్టరు చెప్పింది.

ఎబార్షన్ చేయించుకోమని అతను సలహా ఇస్తే వసంత అందుకు తిరస్కరించింది.

ఎంత ధైర్యం?

వాళ్ళు ఆస్పత్రి నుండి ఇంటికి రాగానే రవీంద్ర తల్లి అడిగింది.

"మగపిల్లాడే కదూ?" అని.

కాదని చెప్పాడు అతను.

"అలాంటప్పుడు దీన్ని ఇంటికెందుకు తెచ్చావు? అక్కడే చేర్పించి, అదేదో జరిపించేయక పోయావా?"

అలా అంటున్నప్పుడు కోడలు తనవైపు విసిరిన చూపుల్ని తప్పించుకోలేకపోయిందామె.

అవి చాలా వాడిగా వున్నాయి.

"ఆడదానివై వుండీ, ఆడపిల్లను భ్రూణహత్య చేయిస్తావా?" అన్నట్టున్నాయి. ఆమె ఈసారి తన దృష్టిని కొడుకువైపు సారించింది.

"నీకయినా బుద్ధుండాలిగా. దాని మెడలు వొంచలేక పోయావూ?" చాలా ఛీత్కారంగా అందామె.

"చాలా ప్రయత్నించాను. నా మాట వినడం లేదు." అని మాత్రమే అన్నాడు రవీంద్ర.

"అలాగా! ఎలా వినదో నేనూ చూస్తాను."

అంటూ తమ వంశచరిత్ర విప్పిందామె.

** ** **

"చూశావా? నీ నిర్ణయం ఎంత గొడవకు దారితీసిందో.. రేపు వెళ్దాం. నా మాట విని అందుకు ఒప్పుకో.. ప్లీజ్!" భార్యపట్ల ఏ మూలనో వున్న ప్రేమ అతన్ని అర్థింప జేసింది.

ముఖాన్ని మోకాళ్ళ మధ్య పెట్టుకొని వున్న ఆమె భర్త మాటలకు తలెత్తింది. ఆమెకు మహిమలే వుంటే, తలెత్తి అలా ఆమె చూసిన చూపులకు భర్తేకాదు.. ఆ ఇంటిల్లిపాదీ ఏమయ్యేవారో.. ఏమో!

"ఏంటాచూపు? ఇంకా నీ మొండి పట్టుదల మానకుంటే అమ్మ తాననుకున్నది చేసి తీరుతుంది!"

చివర్న అతను జాగ్రత్త అనలేదు గానీ, ఆ హెచ్చరిక ధ్వనించడం వసంత గమనించింది.

"ఏమిటండీ మీ బెదిరింపు. మీరు నన్ను కొయ్యండి, చంపండి.. నా నిర్ణయం మాత్రం మారదు. నేను ఆడపిల్లనే కంటాను. ఎన్నో తరాలుగా మీరు 'ఆడపిల్ల' జన్మపట్ల రాక్షసత్వంతో చేసిన ఎన్నో ఘాతుక చర్యలను ఎదుర్కోవడం కోసమైనా కంటాను. ఆ..! మీకు తెలీదండీ! ఆడపిల్ల విలువ. మీకూ తోబుట్టువులుంటే ఆ విలువ గ్రహించేవారు. హు.. ఆ భాగ్యం కూడా మీకు లేకుండా చేసారు మీవాళ్ళంతా. అవును కదూ!

మీకు జన్మనిచ్చిన తల్లి.. మీ కోసం ఈ ఇంటి చాకిరీ చేస్తూ మీలోని వేడికి కరుగుతూ, చల్లదనానికి ఘనీభవిస్తూ కష్టసుఖాల్లో తోడునీడగా వుండే ఈ ఇల్లాలు.. మేము ఆడవాళ్ళము కాదూ? ఎందుకండీ ఆడపిల్లపట్ల ఇంత కాఠిన్యం.. వివక్షానూ!.."

అప్పుడే వచ్చారక్కడికి రవీంద్ర తల్లీ తండ్రీనూ.

"ఏమిట్రా! నీ పెళ్ళాం రాడికల్‌లా మాట్లాడుతుందీ! అందుకే చెప్పాను చదువుకున్న దాన్ని పెళ్ళాడకురా అని. ప్రేమించాను అని దీన్ని చేసుకొని ఈ కొంప ముంచావు."

రవీంద్ర తండ్రి ఎగిరిపడ్డాడు.

"ఇది మన కొంప ముంచడమేమిటండీ! దాని ముఖం. ఒరేయ్! అదెలాగూ నీ మాట వినదని మంత్రసానిని రమ్మని కబురు పంపాను. అది రాగానే చేయాల్సింది చేస్తుంది. దీని తిక్క కుదురుతుంది. ఈలోపు నీ పెళ్ళాం కాస్త కాలు జాడించకుండా చూడు. ఊ.. మీరు పదండి.." చెప్పి, భర్తతో పాటు అక్కడ్నుంచి కదిలిందామె.

రవీంద్రమీద ప్రేమతో ఆ ఇంట్లో అడుగుపెట్టినప్పుడు తెలిసిన నిజాలకంటే తన కళ్ళముందు జరుగుతున్న వాస్తవం వసంతను కంపింపజేసింది.

వీళ్ళు మనుషులేనా?

కాదు.. రాక్షసులు.. అంతకంటే ఎక్కువ కూడా.

తల్లిదండ్రులు వెళ్ళిపోవడంతో.. 'నీ ఖర్మ నీ చావు నువ్వు చావు' అనుకుంటూ రవీంద్రా అక్కడ్నుంచి జారుకున్నాడు.

ఆ గదిలో ఒంటరిగా వసంత బిక్కుబిక్కుమంటూ వుంది.

ఆమె కడుపులో ఆడశిశువు మృతశిశువు కావడానికి ముందు మరణ ముహూర్తం కోసం ఎదురు చూస్తోంది.

మగ అహంకారంతో కొబ్బరి చెక్కల వంశం నిలబడడానికి ఆ ఇంట్లో ఎప్పటిలా జరిగే క్రతువు కోసం అందరూ కాచుకు కూర్చున్నారు.

ఎక్కడో అద్భుతం జరిగి తనను ఎవరన్నా రక్షిస్తే బావుణ్ణని బేలగా అనుకోలేదు వసంత. తన కడుపులో ఇంకా ఆకారంలో పూర్తి స్థాయికి కూడా చేరని శిశువుపై ఆపేక్ష ఆమెలో చావలేదు.

స్థిరమైన నిర్ణయం ఆమె తీసుకుంది.

అక్కడ్నుంచి వంట గదిలోకి నడిచింది.

కిరోసిన్ డబ్బా ఆమెను చిరునవ్వుతో ఆహ్వానించితే, ఆనందంగా.. గుండె నిబ్బరంతో దాన్నందుకొని వంటి నిండా గుమ్మరించుకొంది.

ఖాళీ డబ్బాను నేలపైకి విసిరికొట్టి, అగ్గిపెట్టెను చేతిలోకి తీసుకుంది.

ఒక్కసారిగా కిరోసిన్ వాసన అన్ని గదుల్లోకీ వ్యాపించడంతో అంతా బయటకు వచ్చారు.

అందరి కళ్ళల్లో ఆశ్చర్యం.. భయం..!?

"నేను బయటకు వెళ్తున్నాను, ఎందుకో తెలుసా? ఆడపిల్లను కనడానికి. నన్ను ఆప ప్రయత్నించారో.. ఇదిగో ఈ అగ్గిపుల్లతో అంటించుకుంటాను. ఇది మీరే కట్నం ఆశించి చేశారని చెబుతాను."

నడుస్తూనే ఆమె చెబుతోంది. నిలువు గుడ్లేసుకొని నిలబడిపోయారంతా.

ఆడపిల్లను కనడానికి ఆ ఆడపిల్ల గడప దాటుతుంటే ఆ అమ్మ కడుపులోని ఆడ శిశువు ఆనందంగా నవ్వుకుంది! అమ్మ ప్రేమంటే ఇదే కదాని!!

**JYOTHI SILKS & SAREES**

889 Edwards Road, Suite D23
Parsippany, NJ 07054
(201) 882-2829

Importers & Retailers

SILK SAREES * SILK SAREES * SILK SAREES

Pure Mysore Silk, Zari, Crepe, Plain & Printed Sarees

EVERY SAREE COMES WITH A BLOUSE PIECE

*****

*AND ALSO*

*Custom Made 22K Gold Jewelry*
*Made to Order As Per Samples*


**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

Telugu Fine Arts Society

తెలుగు కళాసమితి

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ____________ Last ____________ First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ____________ Last ____________ First

CHILDREN/: DATE OF BIRTH ____________ ____________
____________ ____________
____________ ____________

ADDRESS: ____________ No. Street
____________ City ____________ State/Zip Code

PHONE: ____________ Home ____________ Office

OCCUPATION: ____________ Member's ____________ Spouse's

I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:____________ DATE:__________

MEMBERSHIP: ( ) LIFE $125 ( ) FAMILY $20/YR
( ) SINGLE $15/YR ( ) STUDENT $10/YR

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**TFAS, P.O. BOX 11104, NEW BRUNSWICK, NJ 08906.**

Children of the members automatically become members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.


**WE CAN SAVE YOU MONEY**

**VISITOR'S MEDICAL INSURANCE**

NO AGE LIMIT • BEST RATE IN TOWN
MORE THAN ONE COMPANY TO CHOOSE FROM

**CALL:**

**RAMESH PATEL**

**1-800-344-9540**

COMMUNITY INSURANCE AGENCY INC

QUALITY SERVICE TO THE COMMUNITY SINCE 1980


Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities tell us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs about $0.85 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to (as we have specified that the address correction is requested) TFAS is charged $0.30 -$0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES AS SOON AS THEY ARE AVAILABLE.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

Change in Address:
Name:____________
Address:____________

City/State/Zip Code____________

K.V.Rao



ANSWERS TO THIS MONTH'S 20 QUESTIONS

1. Indian Vedic literature indicates that the pearls were known in India before the influx of Aryans (1500 BC). Pearls were highly esteemed in Rome that only persons of specific rank were permitted to wear them !
2. Most pearls are spherical or pearlike. When the pearl 'grows' near the shell, it is flat on one side and rounded on the other, and is called blister pearl. Baroque pearls are irregular pearls that grow in the muscular tissue of the mollusk.
3. Naturally grown pearls are picked in Persian Gulf countries. India, Sri Lanka (Gulf of Mannnar) Red Sea countries, countries adjacent to Gulf of Mexico, Australia (Great Barrier Reef). Chineese and Japaneese are best artificially grown pearl-growers. Artificial pearls (not artificially grown) are manufactured by many European countries.
4. Pearls are made up of aragonite, a form of calcium carbonate, mostly.
5. Mollusks do not produce pearls by aging process; it is by their feeding habit and (bad)luck, they get the pearls. Mollusks open their shells slightly and suck in planktons (their food) and survive/grow. When they suck in less desirable particles and when they can not push it out, their mantle (epithelium) secretes a substance called nacre (mother of pearl) which covers the offending particle (it could be sand or shell or even a small fish) with layers of nacre,forming pearl.
6. Artifically cultured ones are round, while naturally occuring ones could be of any shape, depending on the shape of their 'irritant'.
7. Pearls come in many colors, most popular ones are white. Pearls of Celebes (Asia) are noted for their colors-depending on the pigment in the nacre-Black, blue and golden yellow are the costliest. Mexico, along Pacific coast, produces different color pearls, including pink!
8. Sure ! the more the number, the smaller the size.
9. Cultured (artificial) pearls are produced by inserting a spherical artificial irritant into the oyster's body. These are then carefully tended in special beds until the pearls are ready in 3-6 years. The oysters are cut for pearls before they die naturally (in about 7 years)
10. Best Oriental pearls are produced by MOHAR, a saltwater mollusk found in Persian Gulf (especially near Oman and Qatar).
11. China discovered in 13th cent that cultured pearls can be made, but Japan's M Kokichi with his research took Japan to the top of cultured pearls market, with best yields both in size and production !
12. Japan still has the best say in the world market.
13. Believe it not, it is very difficult to distinguish naturally grown from artificially grown pearls, except by x-rays, when you can see the perfect shpere as the irritant in the artificial ones. On the contrary, the artifical (not artificially cultured) ones, also called imitation pearls, do not have any 'foreign body' by x-ray.
14. Factors that control the size of the pearl are the environment in which the mollusk is living and singleness of the irritant. The largest pearl is the Pearl of Lao Tze, found in a giant clam in Phillipines in 1934, weighing 14lbs 1 oz, 9½" long x 5½ wide, irregular in shape.
15. Amas are the Japanese pearl divers. Most of them are women, plunge as much as 40 feet at a time, carrying only a hook-nosed knife.
16. Immitation pearls are made up of mother of pearl, conch and corals; others from glass beads coated with a solution containing fish scales
17. They don't have the lustre and are lighter than real ones.
18. Yes ! Acids in sweat, and heat - effect them adversely.
19. Hope's pearl 1860 gr; Oriental Pearl of Perles 27.5 carat, La Regente 337 gr. In general baroque pearls are big. Chinese perfected this type.
20. Like test tube babies, scientiest are trying to see if the mantle tissue of the oyster can be grown in the test tubes in a laboratory and if it can be done, well, we will have affordable lab-grown pearls How do you like this ?

దర్జీ జోగారావు కొట్టు ముందు ఓ పదే నేళ్ళ కుర్రాడు అలా స్తంభానికి వేలబడి నుంచున్నాడు. జోగారావు కుట్టుపని హడావిడిలో వున్నాడు.

ఆ కుర్రాడు అలా వీథిలోకి చూస్తూ వచ్చే పోయే జనాన్ని, దూరంగా వున్న జాంపళ్ళ బుట్టని, ఆ పైన కన్పించే మిఠాయి కొట్టుని పరిశీలనగా చూస్తున్నాడు. జోగారావు మిషను కుడుతూ వాణ్ణి గమనిస్తూనే వున్నాడు కాని పని తొందరలో వాడెవడో పట్టించుకోలేదు.

జోగారావుకి అన్నం వచ్చింది. పనివాళ్ళని భోజనానికి పంపించి తను అన్నం గిన్నె విప్పతూ చూస్తే ఆ నల్లటి కుర్రాడు ఇంకా అక్కడే భయంగా చూస్తూ కన్పించాడు.

''ఏరా?'' అని పిల్చాడు జోగారావు.

''బాబూ'' అని ఇటు తిరిగాడు కుర్రాడు.

ఆ కుర్రాడి కళ్ళల్లో ఆకలి...కరకరలాడే ఆకలి! కడుపు చుమ్మలు చుడ్తుంటే ముఖం మీద కన్నీళ్ళుగా కరిగిపోయే ఆకలి.

జోగారావుకి జాలేసింది. 'ఆకలేస్తంది గదరా!' అన్నాడు.

'హయ్య, ముద్ద జూసి మూణ్ణాళ్ళయిందయ్యా...' అన్నాడు స్తంభం కిందికి జారిపోయిన కుర్రాడు.

'ఏడవ బోకురా ఎదవా, నాకు పోను అన్నం మిగులుద్ది, అది నువ్వు తిని గిన్నెలు కిష్టకెళ్ళి కడుక్కు తీసుకురా' అన్నాడు జోగారావు.

కుర్రాడి కళ్ళు తళతళమన్నాయి. మిగిలిన అన్నం కిష్ట దగ్గర తిని, కడుపునిండా కిష్ట నీళ్ళు తాగి, గిన్నెల్ని రేగడ మట్టితో మెరిసిపోయేట్టు తోమి కొట్టు దగ్గరికి తీసుకొచ్చాడు కుర్రాడు. గిన్నెలు శుభ్రంగా తుడిచి కొట్లో పెడ్తుంటే జోగారావడిగాడు 'నీ పేరేంట్రా?''

''బాబిగాడయ్యా!'' అన్నాడు కుర్రాడు.

''ఇహ పో!'' అన్నాడు జోగారావు.

బాబిగాడు పోలేదు. పొద్దున్నంతా స్తంభానికానుకుని బజారంతా చూస్తున్న వాడు ఇప్పుడు స్తంభానికానుకుని కొట్టు వంకే చూస్తూ నుంచున్నాడు.

సాయంత్రమైంది. జోగారావు కుట్టిన గుడ్డలు వూళ్ళో వాళ్ళ కివ్వడానికి వెళ్తూ మళ్ళీ బాబిగాణ్ణి చూశాడు. ''ఏరా! నువ్వుపోలా!'' నవ్వుతూ అన్నాడు.

''హయ్య...'' అన్నాడు బాబిగాడు. వాడి ముఖం ''ఆదుకో దేవుడా!'' అంటోంది. వాడి కళ్ళు వేడుకుంటున్నాయి.

జోగారావు కేవనిపించిందో ''ఒరేయ్! ఈ బట్టలు తీసుకు నా వెనకాలే రా వూళ్ళో ఇచ్చొద్దాం'' అన్నాడు.

బాబిగాడు చెంగున ఎగిరి బట్టలు నెత్తిన పెట్టుకుని జోగారావు వెనకాలే నడిచాడు.

ఆ రోజు నుంచి బాబిగాడు పొద్దున్నే కొట్టు తియ్యక ముందే దర్జీ దుకాణం దగ్గర వుండేవాడు. కొలతలు తీసుకుంటున్నప్పుడు టేపు అందివ్వడం, రాసుకోటానికి పుస్తకం, కత్తిరింపుకు కత్తెర్లు అందించడం, మిషనుకి ఆయిల్ వేయటం మధ్య మధ్యలో టీలు, బీడీలు తెచ్చి పెట్టడం, మధ్యాహ్నం జోగారావుకి అన్నం తెచ్చి పెట్టి మిగిలింది తిని గిన్నెలు కడిగివ్వటం, ఊళ్ళోకి జోగారావు బట్టలకి కొలతలకి వెళ్ళినా కుట్టిన బట్టలివ్వడానికి వెళ్ళినా వెనకాతలే వెళ్ళటం, కొట్టు మూశాక కిష్ట వొడ్డుకొచ్చి కడుపునిండా నీళ్ళు తాగి రాత్రి మంటపంలో పడుకోవటం ఇదీ బాబిగాడి నిత్యకృత్యం.

జోగారావుకి బాబిగాడు నచ్చాడు. ఆర్నెల్లు గడిచాయి. వచ్చిన గుడ్డల్లో మిగిలిన బట్టతో బాబిగాడికి ఓ చొక్కా నిక్కరు కుట్టించి యిచ్చాడు. గుండీలకు కాజాలు తీయటం కూడా నేర్పుతున్నాడు.

బాబిగాడు ఓ రోజు కిష్ట దగ్గరకి ఆలస్యంగా వచ్చి దోసెడు నీళ్ళు తాగి 'బేవ్' మని తేన్చి పక్కకి చూస్తే ఓ పధ్నాలుగేళ్ళ పిల్ల తనవైపు వింతగా చూస్తుండటం కన్పించింది. ఆ పిల్లే పలకరించింది ''ఇయ్యాల్టికి నీళ్లే అన్నవా?''




''ఆర్నెల్ల నించీ ఇంతే''

''ఇయ్యాళ ముద్ద తిందువురా''

''మరి నీకో!''

''నాకు సరిపోద్దిలే!''

బాబిగాడు ఆ పిల్ల దగ్గర కెళ్ళాడు. చింత చిగురు పప్పు కలిపి ముద్ద బాబిగాడి చేతిలో పెట్టింది.

''నీ పేరేందో?'' అడిగాడు బాబిగాడు.

''పోలి, నువ్వో?'' అంది పోలి.

''బాబిగాడ్ని. జోగారావయ్య దర్జీ కొట్లో పని.''

''ఏ వూరు?''

''ఇప్పటి కీవూరే. అయ్యా అమ్మా లేరు.''

''నాకూ లేరు. ఓ ముసలి తాతున్నాడు. అంట్లు తోమి, పాసి పనిజేస్తే మా పొట్టెళ్ళిపోద్ది.''

అదేం చిత్రమో బాబిగాడు, పోలి ఎంతోకాలం నుంచి ఒకళ్ళ కొకళ్ళు తెలుసున్నట్టు కష్ట సుఖాలు మాట్లాడుకున్నారు. నల్లటి ముఖంలో చేపపిల్లలా మెరుస్తున్న పోలికళ్ళు చూసి బాబిగాడు సంబరపడిపోతున్నాడు. ఉన్న అన్నమంతా బాబిగాడికే పెడ్తూ తను తిన్నట్లే ఆనందపడిపోతోంది పోలి. రోజు కిష్ట వొడ్డున కలుసుకునే వాళ్ళిద్దరూ. పది రోజులు పోయాక బాబిగాడన్నాడు. ''పోలీ, నన్ను మావా అని పిలవరాదంటే.''

''పోలి వొళ్ళు జల్లుమంది. ''సంబడవో నువ్వట్టా పిలవమనందే...'' అంది కళ్ళు దించేసుకుని.

''పిలవ్వే'' ఆశగా అన్నాడు బాబిగాడు.

కిష్ట నీళ్ళల్లో తల దించుకొని తనలో తను అనుకున్నట్టు ''మావా'' అంది. బాబి గుండె పొంగిపోయింది. సంబరంలో పోలి జడ లాగాడు. పోలి జడలో పున్నాగ పూలు కిష్టలో జలజలా రాలి ప్రవాహంలోకి కొట్టుకొనిపోతున్నాయి. పోలి, బాబి ఒకళ్ళ నొకళ్ళు నవ్వుతూ చూసుకొని ప్రవాహంలో పరుగెత్తుతున్న పున్నాగ పూలు చూసుకుని కిష్టమ్మ తల్లికి దణ్ణం పెట్టుకున్నారు.

ఒడ్డుకొచ్చాక బాబిగాడు జేబులోంచి టేపు తీసి పోలి చేతులు, నడుం, ఛాతి, మెడ కొలతలు తీసుకుంటుంటే ''ఏంటిది'' అంది పోలి. ''మనకి దర్జీ కొట్లో పనే'' అంటూ గర్వంగా వెళ్ళిపోయాడు బాబిగాడు.

పోలికి కొత్త జాకెట్టు కుట్టివ్వాలి. ఎలా? బాబి మిగిలిన బట్ట ముక్కల్ని ఒకే రంగు గలవి దాచటం మొదలెట్టాడు. ఈ సంగతి జోగారావుకి తెలిస్తే ఉద్యోగం తీసేస్తాడు. నెల రోజులకి చేతులు కుట్టాడు. ఇంకో నెలకి నడుం...ఇలా సమయం దొరికినప్పుడల్లా రహస్యంగా కుట్టుకుంటూ ఆర్నెల్లకి జాకెట్టు పూర్తి చేశాడు.

కిష్ట వొడ్డుకి పరుగెత్తుకొచ్చాడు బాబిగాడు.

''కొత్త జాకెట్టు'' పసిపిల్లలా ఆనందంతో గెంతింది పోలి.

''తొడుక్కు రాయే'' అన్నాడు వీరుడులాగా బాబిగాడు. చింత చెట్టు చాటు కెళ్ళి జాకెట్టు తొడుక్కుని ఇవతలికొచ్చింది పోలి.

జాకెట్టు చాల్లేదు. గుండీలు కాజాలు కలవటం లేదు. ఆర్నెల్లలో పోలి ఛాతి పెరిగిపోయింది.

బిక్క మొహం వేసుకున్న బాబిగాడ్ని చూసి పోలి అంది ''పోన్లే మావా మా దొరసాని, ఒసే! పోలీ! నువ్వింకా పవిట్లేసుకోవాల, మా పిల్ల పాత వోణి యిస్తాను. రేపట్నించేసుకో'' అంది. పవిటేసుకుంటే పిన్నీసెట్టుకుంటాను. సరిపోద్దిలే.''

బాబిగాడి కళ్ళలో కోరికల దీపాలు.

## గురుకులాలు-కులగురువులు

ఆనాటి
గురుకులాల
గురువులు
ఈనాటి
విద్యాలయాల
కులగురువులు !
కులాలు విలసిల్తే
యూనివర్శిటీలు
టంకశాలలైతే
కులాల వారి
కాలేజీల్లో
వల్లధనమున్న
బుల్లోళ్ళకు
చెల్లని నాణాలే
పంతులు !

\- పిప్పళ్ల సూర్యప్రకాశరావు

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA

FULLY COMPUTERIZED SYSTEM

FRIENDLY & COURTEOUS SERVICE

ASSISTANCE WITH VISAS

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL PLANNING

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call

**Satyam or Shanthi Srikonda, CTCs**

Hours
Mon, Thurs, Fridays: 10 am - 7 pm
Tue, Wednesdays: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member
ASTA
American Society of Travel Agents

# SAM & RAJ





**NEW YORK'S NEWEST LANDMARK**

Sam
Raj

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN
WATCHES - UP TO 50% OFF

•

LARGE SELECTION OF COLOR TV'S

•

STEREO

•

LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS

•

MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES

•

ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES

•

LARGE SELECTION OF CAMERA, V.C.R.'S & CAM CORDERS

•

CANON COPIERS

(718) 651-6969

(718) 446-1004

Sam and Raj

**The Appliance People**
37-08 74th Street, Jackson Heights, N.Y. 11372
(718) 651-6969 / (718) 651-6971

**Transfer of residence customers should call for special deals on all major appliances and shippings**

Open 7 Days A Week · Years of Savings & Service